జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 72 విశాఖపట్నం శుక్రవారం 03 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00

# ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకోవాలి

## ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్న జగన్..

## ఏపీకి విస్తారమైన తీర ప్రాంతం..



విశాఖపట్నం, : విశాఖలో నిర్వహిస్తున్న ఈ సదస్సును కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో కలిసి ఆయన ప్రారభించారు. భారీ సముద్ర తీరం ఉన్నప్పటికీ రాష్ట్రంలో కొన్ని చోట్ల కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని జగన్ అన్నారు. వాతావరణ మార్పుల కారణంగా వర్షాలు కురిసే రోజులు తగ్గిపోయా యని, కాని వర్షం కురిసినప్పుడు కుండపోత ఉంటుందనే విషయాన్ని నిపుణుల దృష్టికి సీఎం తీసుకొచ్చారు. కుండపోతగా కురిసిన వర్షాన్ని ఒక చోటు నుంచి మరో చోటుకు ప్రభా వవంతంగా తరలించడ మన్నది ఒక పెనుసవాల్ అని సీఎం అన్నారు. 25వ అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యమిస్తుండటం ఎంతో గర్వంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న ఈ సదస్సును కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో కలిసి ఆయన ప్రారభించారు. భారీ సముద్ర తీరం ఉన్నప్పటికీ రాష్ట్రంలో కొన్ని చోట్ల కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని జగన్ అన్నారు. వాతావరణ మార్పుల కారణంగా వర్షాలు కురిసే రోజులు తగ్గిపోయాయని, కాని వర్షం కురిసినప్పుడు కుండపోత ఉంటుందనే విషయాన్ని నిపుణుల దృష్టికి సీఎం తీసుకొచ్చారు. కుండపోతగా కురిసిన వర్షాన్ని ఒక చోటు నుంచి మరో చోటుకు ప్రభావవంతంగా తరలించడమన్నది ఒక పెనుసవాల్ అని సీఎం జగన్ అన్నారు. (మిగతా 2లో..)

# జైల్లో వేసినా బెదరను: కేజ్రీవాల్



భోపాల్ : మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోలో పాల్గొన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాంలో ఈరోజు ఈడీ ఎదుట విచారణకు హాజరు కావాల్సిన కేజ్రీవాల్ మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యే నాటికి తాను జైల్లో ఉంటానో..బయట ఉంటానో తనకు తెలియదని వ్యాఖ్యానించారు. అయితే తనకు జైలంటే భయం లేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. సింగ్రౌలిలో జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ, పంజాబ్‌లో ఆప్‌ను ఆదరించిన తరహాలోనే మధ్యప్రదేశ్‌లోనూ తమ పార్టీకి ప్రజలు పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యే నాటికి తాను జైల్లో ఉంటానో..మరెక్కడ ఉంటానో తెలియదని, అయితే సింగ్రౌలికి కేజ్రీవాల్ వచ్చారు..తాము ఆయనకు చారిత్రక విజయం అందించామని ప్రతి ఒక్కరూ చాటిచెప్పాలని ఆయన పిలుపు ఇచ్చారు. లిక్కర్ స్కామ్‌లో పలువురు ఆప్ నేతలు, మంత్రులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు తీవ్ర చర్యలు చేపట్టిన నేపధ్యంలో కేజ్రీవాల్ జైలు గురించి ప్రస్తావించారు. ఇదే కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఇప్పటికే జైలులో ఉన్నారు.

## ఏపిని అభివృద్ధి చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలం : పురందేశ్వరి



రాజంపేట: ఏపీకి కేంద్ర ప్రభుత్వం అన్నిరకాలుగా సహకారం అందిస్తున్నా.. అభివృద్ధి చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలమవుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి విమర్శించారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఒక్క పరిశ్రమ కూడా పెట్టలేకపోయారన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేటలో పురందేశ్వరి పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వెనకబడి ప్రాంతాల అభివఅద్ధి కోసం ఏడాదికి రూ. 350 కోట్ల చొప్పున కేంద్రం నిధులు విడుదల చేస్తోందన్నారు. అయినా సీఎం జగన్ కనీసం రహదారులు కూడా నిర్మించలేక పోయారన్నారు. వెనకబడిన రాయలసీమ ప్రాంతంలో సరైన విద్యాసంస్థలు అందుబాటులో లేవని.. రాజంపేటలో కేంద్రీయ విద్యాలయం మంజూరైతే స్థలం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కడప – బెంగళూరు రైల్వే లైన్ కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పనులు ప్రారంభిస్తే.. జగన్ మాత్రం ఆ లైన్ వద్దని కేంద్రానికి లేఖ రాయడం ఎంతవరకు సమంజసమని పురందేశ్వరి ప్రశ్నించారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం.. ఆ పాలన ఎలా ఉందో ప్రజలే గుర్తించాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయి మూడేళ్లవుతున్నా.. వాటి నిర్మాణానికి నిధులు కేటాయించలేదని విమర్శించారు. రాష్ట్రంలో మద్యం కుంభకోణంపై సీబీఐ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని పురందేశ్వరి వ్యాఖ్యానించారు.

## చంద్రబాబుపై మరో కేసు నమోదు చేసిన సీఐడీ



అమరావతి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై మరో కేసు నమోదైంది. ఏపీ సీఐడీ మరో కేసు నమోదు చేసింది. ఏపీఎండీసీ డైరెక్టర్ వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ కేసు నమోదు చేసింది. తెలుగుదేశం పార్టీ హయాంలో ఇసుక పాలసీలో అవకతవకలు జరిగాయని.. ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే విధంగా వ్యవహరించారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లో పీతల సుజాత, చంద్రబాబు, చింతమనేని ప్రభాకర్, దేవినేని ఉమ పేర్లు ఉన్నాయి.

## యూపీలో 65 స్థానాల్లో బరిలో దిగనున్న ఎస్పీ



లక్నో : వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో యూపీలోని 80 లోక్‌సభ స్థానాలకు గాను 65 స్థానాల్లో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) పోటీ చేస్తుందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు దీటైన అభ్యర్థులను కూడా ఎస్పీ ఖరారు చేస్తోంది. ఇక రాష్ట్రంలో మిగిలిన 15 సీట్లలో కాంగ్రెస్ సహా ఇతర విపక్ష ఇండియా కూటమి పార్టీలు పోటీ చేస్తాయని ఎస్పీ వర్గాల సమాచారం. విపక్ష ఇండియా కూటమి వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల నాటికి క్రియాశీలకంగా ఉంటే రాయ్‌బరేలి, అమేథి నియోజకవర్గాల్లో సోనియా, రాహుల్ గాంధీలపై ఎస్పీ తమ అభ్యర్థులను పోటీలో నిలపదు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎస్పీల మధ్య పొత్తు ప్రతిపాదన విఫలమైన క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో అనుసరించాల్సిన వ్యూహానికి ఎస్పీ పదను పెడుతోంది. మరోవైపు మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు విషయంలో కాంగ్రెస్ వైఖరిని ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తీవ్రంగా తప్పుపట్టారు. మధ్యప్రదేశ్‌లో ఎస్పీకి ఆరు స్థానాలు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆపై తమను విస్మరించిందని అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు.

## కాంగ్రెస్ వలనే 'ఇండియా' కూటమిలో పురోగతి లేదు : నితీష్ కుమార్



పాట్నా : కాంగ్రెస్ కారణంగానే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమి 'ఇండియా ' పురోగతి కనిపించడం లేదని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వ్యాఖ్యానించారు. ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్నఅసెంబ్లీ ఎన్నికలపైనే కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందని, ఇండియా కూటమి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. పాట్నాలో సిపిఐ నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కూటమిలో కాంగ్రెస్‌కు ప్రధాన పాత్రను కేటాయించేందుకు ప్రతిపక్ష సభ్యులందరూ అంగీకరించారని, కానీ అసెంబ్లీ ఎన్నికల తర్వాతే కాంగ్రెస్ మళ్లీ సమావేశానికి సన్నద్ధమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని అన్నారు. బిజెపిని గద్దె దించేందుకు ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి 'ఇండియా' కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ కూటమి ఏర్పాటులో జెడియు నేత, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇండియా కూటమి చివరి సమావేశం ఆగస్ట్ 31–సెప్టెంబర్ 1న ముంబయిలో జరిగింది. తరువాతి సమావేశం తేదీలను కాంగ్రెస్ నిర్ణయిస్తుందని ప్రకటించారు. ఢిల్లీలో, మధ్యప్రదేశ్‌లో ఉండవచ్చనే వార్తలు వచ్చినప్పటికీ.. ఇప్పటి వరకు సమావేశం తేదీలను ప్రకటించకపోవడం గమనార్హం.

# వై నాట్ 175 అంటూ భారీ టార్గెట్..

## ప్రతి నియోజకవర్గానికి సీనియర్ నాయకుల నియామకం



అమరావతి: వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. వై నాట్ 175 అంటూ భారీ టార్గెట్ పెట్టుకున్నారు. ఇప్పటికే ఎన్నికల కోసం ప్రజల్లోకి ఎలా వెళ్లాలనే దానిపై షెడ్యూల్ కూడా ప్రకటించారు..సుమారు రెండేళ్ల క్రితం నుంచే పార్టీ కేడర్‌ని ప్రజల్లో మమేకం అయ్యేలా కార్యక్రమాలు చేపట్టారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రతి ఇంటికి స్థానిక ఎమ్మెల్యే లేదా నియోజకవర్గ సమన్వయ కర్తలు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతే కాదు సంక్షేమ పథకాలు అందనివారిని గుర్తించి వెంటనే తగిన చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో వైఎస్సార్సీపీ నేతలు జనానికి మరింత చేరువయ్యారు. ఇంటింటికీ వైసీపీ నాయకులు వెళ్లడం ద్వారా ప్రజల్లో వారిపట్ల మరింత గౌరవం పెరిగేలా చేసుకున్నారు..ఇక గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాల ఆధారంగా స్థానిక నాయకుల పనితీరుపైనా ఒక నిర్ణయానికి వచ్చారు సీఎం జగన్. పనితీరు సరిగా లేనివారు మరింతగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. వచ్చే మూడు నెలలకు సంబంధించిన కార్యాచరణ కూడా ప్రకటించారు. జగనన్న ఆటోగ్య సురక్ష, సామాజిక సాధికార యాత్రలు, ఆడుదాం ఆంధ్రా వంటి కార్యక్రమాలతో పార్టీ కేడర్‌ను ప్రజల్లో ఉండేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఉన్న కోటీ 60 లక్షల కుటుంబాల ప్రజలకు వైద్య పరీక్షలు, ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్సలు అందిస్తున్నారు. మరోవైపు అక్టోబర్ 26 నుంచీ సామాజిక సాధికార బస్సు యాత్రలు కూడా ప్రారంభమయ్యాయి. దీంతో మొత్తం వైసీపీ కేడర్ క్షేత్ర స్థాయిలో దూసుకెళ్లిపోతుంది. ఆయా కార్యక్రమాలపై సీఎం జగన్ శుక్రవారం ముఖ్య నేతలతో సమావేశం కానున్నారు.

### బస్సు యాత్ర, తాజా రాజకీయాలపై చర్చ

రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు శ్రీకారం చుట్టింది. అక్టోబర్ 26 వ తేదీ నుంచి రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో ప్రతి రోజూ సాధికార యాత్రలు కొనసాగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలకు ఏవిధంగా మేలు చేసిందో వివరించేందుకు బస్సు యాత్ర చేపట్టారు. ఈనేపథ్యంలోనే బస్సు యాత్ర జరుగుతున్న తీరు, ప్రజల నుంచి వస్తున్న స్పందనతో పాటు తాజా రాజకీయాలపై చర్చించేందుకు పార్టీ ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం సమావేశం అవుతున్నారు. ఉదయం కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మధ్యాహ్నం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ఈ సమావేశం జరగనుంది. సామాజిక సాధికార యాత్రల్లో పేదలను ఎక్కువగా పాల్గొనేలా చూడాలని సీఎం జగన్ ఇప్పటికే సూచించారు. ప్రస్తుతం యాత్రలకు జనం నుంచి స్పందన ఎలా ఉంది. సంక్షేమ పథకాలపై ప్రజలు ఏమనుకుంటున్నారనే అంశాలపై పార్టీ నేతలతో చర్చించనున్నారు. బలహీన వర్గాలు,మైనార్టీల ఓటు బ్యాంకు పూర్తిగా తమవైపే ఉండేలా ఎలా ముందుకెళ్లాలనే దానిపై నేతలకు దిశానిర్ధేశం చేయనున్నారు సీఎం జగన్. ఇక ఇటీవల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రకటించింది రాష్ట్ర ఎన్నికల సంఘం. ఈ జాబితా ప్రకారం ఓటర్ల లిస్ట్ పై పలు సూచనలు చేయనున్నారు. సీఎంతో జరిగే సమావేశానికి సజ్జల రామకృష్ణా రెడ్డితో పాటు పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు కొంతమంది, మరికొంతమంది ముఖ్య నేతలు హాజరుకానున్నారు. ఓటర్ల జాబితాలో వైసీపీ అనుకూల ఓట్లకు ఎక్కడా సమస్య లేకుండా మరోసారి వెరిఫికేషన్ చేసేలా పార్టీ కేడర్ కు పలు సూచనలు చేయనున్నారు.. (మిగతా 2లో..)

# ఇమేజ్ తెచ్చిందా... డ్యామేజ్ అయిందా..?



విజయవాడ, నవంబర్ 2, :తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు 53 రోజులకు జైలు నుంచి బయటకు వచ్చారు. 53 రోజుల కిందట రాజకీయ పర్యటనలో ఉన్న ఆయనను కర్నూలులో అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారు. ఏ కేసులో అరెస్టు చేస్తున్నారో చెప్పలేదు. ఎఫ్ఐఆర్‌లో కూడా పేరు లేదు. చివరికి అరెస్టు చేసిన తర్వాత స్కిల్ డెలవప్‌మెంట్ ప్రాజెక్టు అని చెప్పి కోర్టులో ప్రవేశ పెట్టారు. అప్పట్నుంచి ఏసీబీ కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకూ క్వాష్, బెయిల్ పిటిషన్లపై విచారణలు జరుగుతున్నాయి. మధ్యంతర బెయిల్ పిటిషన్ పై తీర్పు రావడంతో బయటకు వచ్చారు. ఇప్పుడు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌పై తీర్పు రావాల్సి ఉంది. ఇదంతా న్యాయపరమైన పక్రియ. ఈ వ్యవహారంలో చంద్రబాబు రాజకీయంగా కార్నర్ అయ్యారా లేకపోతే మరింత బలపడ్డారా అన్నది రాజకీయవర్గాలకు అంతు చిక్కని విషయం.చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో టీడీపీ నేతలు ఓ రేంజ్ లో ట్రెండింగ్ చేశారు. భారీ ర్యాలీకి ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే సీఐడీ వెంటనే కోర్టుకు వెళ్లి ఎలాంటి ర్యాలీలు చేయకుండా ఆదేశాలు తీసుకు వచ్చింది. కేసు గురించి మీడియాతో మాట్లాడకుండా ఆదేశాలు తెచ్చుకున్నారు. అయితే ఉండవల్లి నివాసానికి వెళ్లే ప్రతీ చోటా.. ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడి స్వాగతం పలికారు. దీంతో చంద్రబాబు కాన్వాయ్ చాలా నెమ్మదిగా సాగింది. ప్రజా స్పందన చూసి టీడీపీ నేతలు సంతోషపడ్డారు. చంద్రబాబు అరెస్ట్ వల్ల టీడీపీకి మేలే జరిగిందని టీడీపీ వర్గాలు ఓ అంచనాకు వస్తున్నాయి. మరో నాలుగు నెలల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తున్న సమయంలో టీడీపీకి మరింత మేలు చేసేలా పరిస్థితులు ఉన్నాయని భావిస్తున్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసినప్పటి నుండి ప్రపంచంలో తెలుగు వారు ఉన్న ప్రతి దేశంలోనూ ఆయనకు మద్దతుగా ప్రదర్శనలు జరిగాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగళూరు, చెన్నైల్లోనూ ప్రదర్శనలు జరిగాయి. యాభై రెండు రోజుల పాటు వీటిని కొనసాగిస్తూనే ఉన్నారు. చివరికి తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పోటీ చేయడం లేదని ప్రకటించిన తర్వాత కూడా గచ్చిబౌలి స్టేడియంలో సీబీఎన్ గ్రాటిట్యూడ్ కాన్సర్ట్ నిర్వహించారు. స్టేడియం హౌస్ ఫుల్ అయిపోయింది. ఇలా ఏ కార్యక్రమం నిర్వహించినా చంద్రబాబుకు మద్దతుగా.. సంఘీభావం భారీగా ఉండేలా చూసుకున్నారు. రోజులు గడుస్తున్నా.. ఆ ప్రదర్శనలు కొనసాగాయి. నిజానికి చంద్రబాబు బయట ఉంటే.. సైబరాబాద్ ను నిర్మించానని పదే పదే చెప్పుకునేవారు. కానీ ఆయన జైల్లో ఉండటం వల్ల .. ఇలాంటి ప్రచారం ఐటీ ఉద్యోగులు చేశారు. చంద్రబాబు చేసిన మంచి పనులన్నీ ప్రజలకు తెలిసేలా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. చివరికి గచ్చిబౌలిలో జరిగిన సీబీఎన్ గ్రాటిడ్యూడ్ సభ కూడా.. చంద్రబాబు హయాంలో నిర్మించిన స్టేడియంలోనే జరిగింది. ఇలా ప్రతి అంశం .. చంద్రబాబు దూర దృష్టి వల్లనే తెలుగు రాష్ట్రాల్లో సంపద సృష్టి జరిగిందని.. కొత్త తరానికి కూడా తెలిసేలా చేయగలిగారన్న అభిప్రాయం వినిపిస్తోంది. చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లు సీఎంగా ఉన్నారు. ఇప్పటికే తెలంగాణలో ఆయన అధికారంలో లేక ఇరవై ఏళ్లు అయినా చంద్రబాబు ముద్ర కనిపించేలా చేసుకోగలిగారు. ఇదే విషయాన్ని బలంగా యువ ఓటర్ల దృష్టిలోకి తీసుకెళ్లగలిగారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. మరో వైపు 73 ఏళ్ల చంద్రబాబును ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని ఆయనను జైల్లోనే ఉంచి.. ఎన్నికలకు వెళ్లాలనుకున్నారని టీడీపీ విస్తృత ప్రచారం చేసింది.

చంద్రబాబు సతీమణి నిజం గెలవాలి పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. నారా లోకేష్ చంద్రబాబు అరెస్టుతో ఆగిన భవిష్యత్‌కు గ్యారంటీని ప్రారంభించాలనుకున్నారు. ఈ మధ్య కాలంలో వైసీపీ మంత్రులు చేసిన వివాదాస్పద ప్రకటనలు, చంద్రబాబు మరణం, భువనేశ్వరి అరెస్టు అంటూ చేసిన ప్రకటనలను ప్రజల్లోకి తీసుకెళ్లి సానుభూతిని పెంచుకునేందుకు ప్రయత్నించారు. చంద్రబాబును అరెస్టు చేయకపోతే.. ఇప్పుడున్న పరిస్థితులు ఖచ్చితంగా ఉండేవి కావు. లోకేష్ పాదయాత్ర చేసేవారు. చంద్రబాబు భవిష్యత్ గ్యారంటీ సభలు పెట్టుకునేవారు. పవన్ కల్యాణ్ టీడీపీతో పొత్తు కోసం ఇంకా సరైన కారణం కోసం వెదుకుతూ ఉండేవారు. అవన్నీ రాజకీయంగానే ఉండేవి. కానీ చంద్రబాబును అరెస్ట్ చేసిన తర్వాత రాజకీయం భిన్నంగా మారింది. ఇది టీడీపీకి మేలు చేసిందనేది ఎక్కువ మంది భావన.

# మద్యం కంపెనీల మంజూరు విషయంలో అక్రమ కేసులు పెట్టడం నీచమైన చర్య



రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి :గత నాలుగున్నర సంవత్సరాల వైసీపీ ప్రభుత్వం లో అనేక రకాల నకిలీ, పిచ్చి బ్రాండ్లతో మద్యం పంపిణీ చేసి ప్రజల జీవితాలతో ఆడుకోవడమే కాకుండా వేలాది మంది ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకోవడమే కాకుండా, లక్షలాదిమంది ప్రజలు అనారోగ్యం పాలు చేసి,ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం మీ సైకో, నియంత పాలనకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ సమ్మెట శివప్రసాద్ తీవ్రంగా ఆరోపించారు. అన్నమయ్య జిల్లా,రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సూచనల మేరకు గురువారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలు దండుకొని కనీసం మద్యం షాపుల్లో డిజిటల్ కరెన్సీ లేకుండా కేవలం నగదు లావాదేవీలు జరిపి లక్షల కోట్ల కుంభకోణాలు చేసిన మీరా ఈరోజు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని, బడుగు బలహీన వర్గాలకు చెందిన మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్రల మీద తప్పుడుకేసులు పెట్టడం హాస్యాస్పదమని వారు ఎద్దేవా చేశారు. ప్రభుత్వమే మద్యం షాపులను నిర్వహిస్తుందన్న నెపంతో మీరు, మీ బినామీల పేరుమీద వివిధ రకాల పిచ్చి బ్రాండ్లతో డిస్టిలరీ కంపెనీలను మీ అనుయాయులకు ధారాదత్తం చేసింది కాక ఈరోజు మాజీ ముఖ్యమంత్రివర్యులు, మాజీ మంత్రివర్యులు మీద తప్పుడు కేసులు పెట్టడం ఎంతవరకు సభమని వారు నిలదీశారు. దమ్ముంటే గత ప్రభుత్వంలో జరిగిన మద్యం లావాదేవీలకు ప్రస్తుత మీ వైకాపాలనలో సైకో రెడ్డి అవినీతి మద్యం విషయంలో బహిరంగంగా చర్చించడానికి మేము సిద్ధమని వారు చాలెంజ్ విసిరారు.గత ఎన్నికల ప్రచారంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిస్థాయి మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చి హామీని గాలి వదిలేసిన సైకో రెడ్డి తప్పు చేయని వారి మీద అక్రమ కేసులు బనాయించి నువ్వు పిచ్చి ఆనందాన్ని పొందుతున్నావు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదట్లో 50 రూపాయలు విలువచేసే మద్యాన్ని అనేక రెట్లు పెంచి 300, 500 రూపాయలు చేసి, మద్యం ముట్టుకుంటే షాక్ కొట్టాలన్న దాని నుండి కొన్ని ఫైవ్ స్టార్ సంస్థలకే మద్యాన్ని పరిమితం చేస్తానని చెప్పి ఈరోజు నీ అనుయాయులైన మీ సొంత సామాజిక వర్గం నేతలకు ప్రాంతాలుగా విభజించి అనేక రకాల అక్రమ, నకిలీ మద్యం కంపెనీలను సృష్టించి కల్తీ, దొంగ మద్యాన్ని పంపిణీ చేసే నువ్వా ఈరోజు నిజాయితీపరులైన మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రుల మీద దొంగ కేసులు పెట్టి వారిని ఇబ్బందులు గురి చేస్తున్నావు.ఇవన్నీ కేవలం తాత్కాలికమేనని గుర్తించు కోవాలని మనవి, ఇందుకు నిదర్శనమే నువ్వు అన్ని వ్యవస్థలను మేనేజ్ చేసి ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారిని అరెస్ట్ చేసి,52 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్ లో అక్రమంగా, అన్యాయం గా నిర్బంధించారు. కానీ న్యాయం బ్రతికేవుందని ఈరోజు ఆయన మధ్యంతర బెయిల్ పై విడుదల కావడమే నిదర్శనం. కేవలం బడుగు బలహీన వర్గాల నాయకుడైన కొల్లు రవీంద్ర అభ్యున్నతిని అణచివేయడం కోసమే దొంగ కేసులు నమోదు చేసి వారిని ఇబ్బంది పెడుతున్నావు. భవిష్యత్తులో దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు తీవ్రంగా హెచ్చరించారు. గత నాలుగు సంవత్సరాలుగా నీ పిచ్చి కల్తీ బ్రాండ్ల మద్యాన్ని తాగి లక్షల మంది ప్రజలు, నిరుపేదలు,కూలినాలి చేసుకొని బ్రతికే వారు కూడా మీ సైకో జగన్ ప్రభుత్వం లో పిచ్చి బ్రాండ్లతో, నాసిరకం మందు త్రాగి అనారోగ్యం పాలై ఆసుపత్రుల్లో చేరి లక్షల రూపాయల డబ్బులు పోగొట్టుకుంటున్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని కల్తీ లేని మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని, నిజాయితీపరులైన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల పై అక్రమ కేసులు నమోదు చేసి అభాసుపాలు కావద్దని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ బీసీ నేతలు చామంచి పెంచలయ్య, కానుకుర్తి వెంకటయ్య, తెలుగు యువత నాయకుడు తోట శివశంకర్, బీసీ నాయకులు కల్లూరు సుబ్బరాయుడు, జాగటి వెంకటరమణ, జనసేన నాయకుడు మారం శ్రీనివాసులు పాల్గొన్నారు.

# యువనేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి.. చిన్నగోర్పాడు పంచాయతీ ప్రజల నీరాజనాలు

చిన్నగోర్పాడు(పాకాల), ప్రజాపాలన ప్రతినిధి ::యువనేత చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చిన్నగోర్పాడు పంచాయతీ ప్రజలు నీరాజనాలు పలికారు. గురువారం పాకాల మండలం చిన్నగోర్పాడు పంచాయతీలో గడప గడపకు మాహా పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. బిల్లయ్య గారి పల్లి హరిజనవాడ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువనేతకు పంచాయతీలోని ప్రతి గ్రామంలో ఘనంగా స్వాగతం లభించింది. మోహిత్ రెడ్డి రాకతో పల్లె గడపలు పులకించాయి. అడుగడుగునా హారతులు పట్టి పల్లె ప్రజలు అభిమానాన్ని చాటుకున్నారు. కొత్త వడ్డి పల్లిలో ఎద్దుల బండి ఎక్కి రైతు బిడ్డగా మోహిత్ రెడ్డి అలరించారు. పంచాయతీ పరిధిలో బిల్లయ్య గారి పల్లి హరిజనవాడ, చిన్న గోర్పాడు, గుడార్ల బండ, కొత్త వడ్డిపల్లి, కొత్తూరు, శ్రీరామాపురం, దిగువ గొల్లపల్లి, దిగువ గొల్లపల్లి హరిజనవాడ గ్రామాలలో మోహిత్ రెడ్డి పర్యటించారు. ప్రతి గడపలో ఆత్మీయ పలకరింపులతో ఆకట్టుకుంటున్నారు. ఇదే తరహాలో ప్రజలు తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ప్రతి గడపలో అభివాదం చేస్తూ.. బాగున్నారా అంటూ వాకబు చేస్తూ.. ప్రభుత్వ పనితీరును.. సంక్షేమ పథకాల అమలును, జరిగిన అభివృద్ధిని వివరిస్తూ మోహిత్ రెడ్డి ముందుకు సాగారు. ప్రభుత్వ పథకాల బుక్ లెట్ ను లబ్ధిదారులకు అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ వాకబు చేశారు. స్వీకరించిన వినతులను అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కారానికి కృషి చేశారు.

సేవ చేసేందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు..

మీకు సేవ చేసేందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా 2024 ఎన్నికల బరిలో నిలుస్తున్నాను.. ఆదరించి ఆశీర్వదించండని మోహిత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. జగనన్నతోనే ప్రజల జీవితాల్లో వెలుగులు ఉంటాయని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు రూ. 1.94 కోట్లతో చేపట్టినట్లు వెల్లడించారు. అలాగే పంచాయతీ పరిధిలో రూ. 3.17 కోట్ల



సంక్షేమ నిధులు పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రజా శ్రేయస్సుకు పరితపించే వాటినే ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠం గోవిందప్ప నాయుడు కర్మక్రియలకు హాజరైన చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



రామచంద్రాపురం::ప్రజాపాలన ప్రతినిధి :చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం కమ్మకండ్రిగ పంచాయతీ గెరికచేనుపల్లి కి చెందిన వైకుంఠం గోవిందప్ప నాయుడు కర్మక్రియలకు నాయకులతో కలిసి హాజరైన చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని వైకుంఠం గోవిందప్ప నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీలో ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం



రామచంద్రాపురం:ప్రజాపాలన ప్రతినిధి :రామచంద్రాపురం మండలం రామాపురం పంచాయతీలో ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు హర్షిత్ రెడ్డి. రామాపురం దళిత వాడ, రామాపురం హరిజన వాడ, కన్నెవారి ఇండ్లు, దిగువ రామాపురం గ్రామాల్లో గడప గడపకు వెళ్లి సంక్షేమ జాబితాలను అందజేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి గడప గడపలో హారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. దిగువ రామాపురంలో పూల వర్షం కురిపించి, గుమ్మడి కాయలతో యువత దిష్టి తీస్తారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద పువ్వులతో చిన్నారులు స్వాగతం పలికారు. డప్పులు, టపాకాయలు మోత మోగించిన గ్రామస్తులు, ప్రతి ఇంటి ముందు ఆత్మీయ పలకరింపుతో సాదరంగా ఆహ్వానించిన మహిళలు, సంక్షేమాన్ని వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి.

## పురందేశ్వరి ని కలిసిన మలిశెట్టి వెంకటరమణ



రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి :రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ గారు రాజంపేటకు వచ్చినటువంటి బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గనికి ,రాజంపేట పార్లమెంటుకు జరిగిన అన్యాయాన్ని వివరించడం జరిగింది. రాజంపేటలో సరైన డయాలసిస్ సెంటర్ లేక నెలకు 30 మంది చనిపోతున్నారని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో ఎమర్జెన్సీ వార్డు లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అన్నమయ్య డ్యాం తెగిపోయి ఎంతోమంది పేదవారు ఈరోజుకి కూడా తాత్కాలిక షెడ్లలో ఉంటూ దుర్భర జీవితం గడుపుతున్నారని తెలియజేశారు. పురందేశ్వరి ని రాజంపేట సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి అన్నమయ్య డ్యాం వరద బాధితులకు న్యాయం చేయాలని మలిశెట్టి వెంకటరమణ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర పంతులు, ఆచారి, కిషోర్, చౌడయ్య, జనసేన వీర మహిళ జడ్డ శిరీష. తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 03, నవంబరు 2023

# ఓటమికి జడిసి ఓటుపై వేటు!

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల నమోదు, తొలగింపులో పెద్దఎత్తున అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఓటుపై వేటు ప్రజాస్వామ్యానికే చేటు! జగన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రత్యర్థి పార్టీ ఓట్లను తొలగిస్తున్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో బోగస్ ఓట్లను వేల సంఖ్యలో చేరుస్తున్నారు. పాలకపక్షం అదురుబెదురు లేకుండా అధికారులను అడ్డుపెట్టుకుని బోగస్ ఓట్లు చేరుస్తూ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం పాలుచేస్తున్నది. అక్రమంగా ఓట్లు తొలగించడం, నమోదు చేయడం ప్రజాతీర్పును అగౌరవపర్చడమే. ఇది రాజ్యాంగ వ్యవస్థలను కూలగొట్టే కుట్రలో భాగమవుతుంది. రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చాలన్నా, పేదవాడి స్థితిని, గతిని మార్చాలన్నా ఓటు కీలకం.మార్టూరు ఘటన ప్రజాస్వామ్య ప్రక్రియను దిగ్భ్రాంతికి గురిచేసేలా ఉంది. ఓట్ల నమోదు, తొలగింపులో పోలీసులకు ఎలాంటి ప్రమేయం ఉండదు. అలాంటిది ఏకంగా 15వేల మంది మహిళా పోలీసులను రాష్ట్రవ్యాప్తంగా బీఎల్వోలుగా నియమించారు. ఏకంగా మహిళా పోలీసులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి సాక్షాత్తూ పోలీసు అధికారులే దానిని పర్యవేక్షించడం తీవ్రమైన నేరంగా పరిగణించాలి. ప్రతిపక్ష పార్టీ ఓట్లను తొలగిస్తూ, వైసీపీ వారి ఓట్లు చేరుస్తూ పోలీసులు స్వామిభక్తిని చాటుకుంటున్నారు. ఇది ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను గేలిచేస్తోంది. ఉరవకొండ వ్యవహారంలో స్థానిక శాసనసభ్యుడు, టీడీపీ నేత పయ్యావుల కేశవ్ చేసిన ఫిర్యాదుతో అనంతపురం జిల్లా పరిషత్ సీఈవో భాస్కర్ రెడ్డిని సస్పెండ్ చేశారు. అంతకుముందు అదే స్థానంలో పనిచేసిన స్వరూపారాణి పైనా సస్పెన్షన్ వేటుపడింది. అధికారపార్టీ కోసం నిబంధనలకు విరుద్ధంగా ఓట్లు తొలగిస్తే ఇలాంటి గతే పడుతుందని అధికారులకు అర్థం కావాలి. పాలకపక్ష వికృత క్రీడలో అధికారులు పావులుగా మారకూడదు. మళ్లీ అధికారంలోకి రావాలంటే కుట్రలు, కుతంత్రాలు తప్ప మరోమార్గం జగన్‌రెడ్డికి కనిపించడం లేదు. దీంతో దుర్బుద్ధితో దొంగ ఓట్ల తంతుకు తెరదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దొంగఓట్లతోనే గెలిచారు. తిరుపతి మున్సిపల్ ఎన్నికల్లో వేలాది దొంగ ఓట్లు నమోదు చేసి అవకతవకలకు పాల్పడ్డారు. రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు 27లక్షల ఓట్లను తొలగించినట్లు సమాచారం. నిబంధనల ప్రకారం ఓట్ల తొలగింపు బూత్ లెవల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరగాలి. ఓటర్ల జాబితా నుంచి ఎవరి పేరైనా తొలగించాలంటే ఆ వ్యక్తికి లేదా కుటుంబసభ్యులకు ముందస్తు నోటీసివ్వాలి. దానికి వారు సమాధానమిచ్చాక అది సహేతుకంగా లేకపోతే జాబితా నుంచి తొలగించాలి. ఒకే వ్యక్తి పేరు జాబితాలో రెండు చోట్ల ఉంటే ఎక్కడ ఓటు తొలగించాలో నోటీస్ ఇచ్చి అడగాలి. బూత్ స్థాయి అధికారులే పరిశీలించి ఇవన్నీ చేయాలి. అయితే కొంతమంది బూత్ స్థాయి అధికారులు వైసీపీ నాయకులతో కుమ్మక్కై వాలంటీర్ల సహకారంతో పెద్ద ఎత్తున ఓట్లు తొలగిస్తున్నారు. ఒకే కుటుంబంలోని ఒకరి ఓటు ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో, మరొకరిది వేరే కేంద్రం పరిధిలో చేర్చుతున్నారు. ఓటర్ల జాబితా మొత్తాన్ని తమ ఇష్టానుసారంగా మారుస్తూ ఓటర్లను అయోమయానికి గురిచేస్తున్నారు. 2022 ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన తరువాత ఫాం 6, 7 అతిక్రమణ గురించి అనేక ఫిర్యాదులు వచ్చినా ఎన్నికల సంఘం పట్టించుకోలేదు. అవే తప్పులతో ఓటర్ల జాబితాను విడుదల చేశారు. దొంగ ఓట్ల నమోదు, ప్రతిపక్షాల ఓట్ల తీసివేతలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ ఢిల్లీకి పిలిచి చీవాట్లు పెట్టడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. సత్వరం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, బూత్ లెవల్ నుంచే దృష్టి సారించి ప్రతీ ఇంటికి వెళ్లి ఓటర్ల తనిఖీ చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రం మొత్తం సమగ్రంగా ఓట్ల సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉంది. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను కఠినంగా శిక్షించాలి.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓటు హక్కు గురించి మాట్లాడుతూ, 'నేను నా దేశ ప్రజల చేతికి కత్తి ఇవ్వలేదు. ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చాను. పోరాడి రాజులవుతారో, అమ్ముకొని బానిసలవుతారో అది వారి చేతుల్లోనే ఉంది' అన్నారు. పాలకపక్షాన్ని నిలదీయాలన్నా, ప్రశ్నించాలన్నా ఓటు ద్వారానే సాధ్యం. అది సద్వినియోగం అయితే పౌరుడి తలరాతను, రాష్ట్ర భవిష్యత్‌ను మారుస్తుంది. ఓటు అనే రెండు అక్షరాలు దేశ భవిష్యత్‌కు పునాది. ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడ కొనసాగాలంటే స్వేచ్ఛగా, నిర్భయంగా పౌరులు ఎన్నికల క్రతువులో పాల్గొని ఓటుహక్కును వినియోగించుకోవాలి. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన అన్ని వ్యవస్థలు బలహీనపడి ఉనికిని కోల్పోతున్నాయి. ఇప్పటికే న్యాయవ్యవస్థ పనితీరుపై అనేక విమర్శలు వస్తున్నాయి. సామాన్యులకు న్యాయం అందని ద్రాక్షలా తయారైంది. ఎన్నికల వ్యవస్థ పాలకపక్షాల చేతిలో కీలుబొమ్మగా మారింది. ఎన్నికల వ్యవస్థ బలహీనపడితే ఎన్నికల ప్రక్రియ అపహాస్యం పాలవుతుంది. ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా ఓటు ప్రాథమిక హక్కు. ఇది మన ప్రజాస్వామ్యానికి ఊపిరి. ప్రజలు తమ ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా ఎన్నికలు వచ్చినప్పుడు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే మంచి నాయకులు ఎన్నికవుతారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలన్నా, సాంఘిక, ఆర్థిక సమానత్వాన్ని సాధించాలన్నా ఇదే కీలకం. డబ్బు, అధికారం, హింసతో నెగ్గాలని ఎన్నికల బరిలోకి వస్తున్న వారి ఆటలు కట్టించాలి. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం రాష్ట్రంలో నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో ఓటర్లు విజ్ఞతను ప్రదర్శించడం ద్వారా నియంతల పాలనకు కాలం చెల్లి ప్రజా ప్రభుత్వాలు ఏర్పడతాయి.

# వ్యక్తిగత సమాచార గోప్యతకు ఎసరు పెట్టారు..?

ఈ మధ్యకాలంలో వ్యక్తిగత సమాచార గోప్యత అన్నది దేవత వస్త్రంగా తలపిస్తున్నది. సమాచార భద్రత అనేది ఒక ఊహ లా మిగిలింది. ఆధార్ డేటా లీక్, భారీ డేటా ఉల్లంఘన డార్క్ వెబ్‌లో 81 కోట్ల మంది భారతీయుల వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేసింది. బిజినెస్ స్టాండర్డ్ నివేదించిన ప్రకారం, 81.5 కోట్ల మంది భారతీయులు వ్యక్తిగత గుర్తింపు సమాచారం డార్క్ వెబ్‌లో లీక్ అయినట్లు అమెరికాకు చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ రెస్క్యూరిటీ పేర్కొంది. నివేదిక ప్రకారం, పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామాలు, ఆధార్, పాస్‌పోర్ట్ సమాచారంతో సహా డేటా ఆన్‌లైన్‌లో అమ్మకానికి ఉంది. బ్లాగ్‌పోస్ట్‌లో భద్రత ఇలా వ్రాశాడు, ''అక్టోబర్ 9న, '%జూషఅ%0001' పేరుతో ఒక సైబర్ ఆగంతకుడి బెదిరింపు సందేశం బ్రీచ్ ఫోరమ్‌లలో ఒక థ్రెడ్‌ను పోస్ట్ చేశాడు. 815 మిలియన్ల "ఇండియన్ సిటిజన్ ఆధార్ %డ% పాన్‌పోర్ట్'' రికార్డులకు బ్రోకింగ్ యాక్సెస్." ముఖ్యంగా, భారతదేశం మొత్తం జనాభా 1.486 బిలియన్లకు పైగా ఉంది." డార్క్ వెబ్‌లో 81.5 కోట్ల మంది భారతీయులకు సంబంధించిన సున్నితమైన సమాచారం వెలువడింది, ఇది భారతదేశ చరిత్రలో అతిపెద్ద డేటా ఉల్లంఘన గా గుర్తించబడుతుంది. దొంగిలించబడిన సమాచారాన్ని డార్క్ వెబ్‌లో ప్రచారం చేసిన '%జూషఅ%0001' హ్యాకర్ ద్వారా లీక్‌ని దృష్టికి తీసుకొచ్చారు. కోవిడ్-19 టెస్టింగ్ సమయంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సేకరించిన డేటా నుండి ఈ సమాచారం వచ్చినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే, లీక్ గురించి కేంద్రం ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇంకా మొద్దు నిద్రలో ఉన్నట్లుంది. హ్యాకర్ షేర్ చేసిన డేటా ప్రకారం, దొంగిలించబడిన సమాచారంలో లక్షలాది మంది భారతీయుల పేర్లు, ఫోన్ నెంబర్లు, తాత్కాలిక, శాశ్వత చిరునామాలతో పాటు ఆధార్ పాస్‌పోర్ట్ వివరాలు ఉంటాయి. కోవిడ్ -19 పరీక్ష సమయంలో ఐసిఎంఆర్ సేకరించిన సమాచారం నుండి ఈ డేటా వచ్చిందని కూడా హ్యాకర్ పేర్కొన్నాడు. వైద్య డేటా లోని డేటా ఉల్లంఘనలు వ్యక్తులకు గణనీయమైన హాని కలిగిస్తాయి. ఇందులో గుర్తింపు దొంగతనం, వైద్య గుర్తింపు దొంగతనం



(మోసపూరితంగా వేరొకరి పేరుతో వైద్య సేవలు పొందడం) సున్నితమైన వైద్య పరిస్థితులను బహిర్గతం చేయడం వంటివి ఉంటాయి. అటువంటి ఉల్లంఘనల యొక్క పరిణామాలు ఆర్థిక నష్టానికి మించి విస్తరించవచ్చు ఇది మితిమీరి ఒక వ్యక్తి యొక్క శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. గుప్తీకరణ, యాక్సెస్ నియంత్రణలు సాధారణ భద్రతా ఆడిట్‌లతో సహా వైద్య డేటాను రక్షించడానికి ఆరోగ్య సంరక్షణ సంస్థలు తప్పనిసరిగా పటిష్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలి. ఉద్యోగులకు శిక్షణ అవగాహన కార్యక్రమాలు కూడా కీలకమైనవి, మానవ తప్పిదాలు లేదా అంతర్గత బెదిరింపుల కారణంగా అనేక డేటా ఉల్లంఘనలు జరుగుతాయి. డేటా ఉల్లంఘన జరిగినప్పుడు, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు మరియు సంస్థలు అవసరమైనప్పుడు బాధిత వ్యక్తులు, నియంత్రణ అధికారులు మరియు మీడియాకు తక్షణమే తెలియజేయాలి. ప్రభావిత రోగులకు క్రెడిట్ పర్యవేక్షణ సేవలను అందించడం వంటి ఉల్లంఘన ప్రభావాన్ని తగ్గించడానికి సమర్థవంతమైన ప్రతిస్పందన ప్రణాళిక ఉండాలి. హ్యాకర్ తో పరిచయాన్ని ఏర్పరచుకున్న దాని హంటర్ యూనిట్ పరిశోధకులు, వారు మొత్తం ఆధార్ భారతీయ పాస్‌పోర్ట్ డేటాబేస్‌ను %వి%80,000కి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నారని తెలుసుకున్నారు. మీడియా నివేదికల ప్రకారం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ప్రస్తుతం హ్యాకర్ "%జూషఅ%0001" ద్వారా కనుగొనబడిన ఉల్లంఘనపై దర్యాప్తు చేస్తోంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ డేటాబేస్ నుంచి డేటాను తస్కరించు ఉండవచ్చని న్యూస్ 18 మరో నివేదిక పేర్కొంది. %శ% లోని ఒక హ్యాకర్ కూడా ఇలా తెలియజేశాడు, "భారతదేశంలో డేటా ఉల్లంఘన తెలియని హ్యాకర్లు 800 మిలియన్లకు పైగా కోవిడ్ 19 భారతీయుల వ్యక్తిగత డేటా లీక్ చేశారు. లీక్ అయిన డేటా లో పేరు, తండ్రి పేరు, ఫోన్ నంబర్, ఇతర నంబర్, పాస్‌పోర్ట్ నంబర్, ఆధార్ నంబర్ , వయస్సు వివరాలు ఉన్నాయి. న్యూస్18 నివేదిక ప్రకారం, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా కూడా ఉల్లంఘన గురించి ఐసిఎంఆర్ ని అప్రమత్తం చేసింది. కోవిడ్ 19 పరీక్ష సమాచారం నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్, ఐసిఎంఆర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వంటి వివిధ ప్రభుత్వ సంస్థలలో చెల్లాచెదురుగా ఉంది, ఉల్లంఘన ఎక్కడ ఉద్భవించిందో గుర్తించడం సవాలుగా ఉంది. ఇప్పటి వరకు, ఆన్‌లైన్‌లో సమాచార మరియు సాంకేతిక మంత్రిత్వ శాఖ లేదా ఇతర సంబంధిత ఏజెన్సీల నుండి లీక్‌పై ఎటువంటి స్పందన లేదు. భారతదేశంలోని ఒక పెద్ద వైద్య సంస్థ ఉల్లంఘనను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు, ఈ సంవత్సరం ప్రారంభంలో, సైబర్ నేరగాళ్లు ఎయిమ్స్ సర్వర్‌లను హ్యాక్ చేసి, ఇన్‌స్టిట్యూట్‌లో ఒక టెరాబైట్ కంటే ఎక్కువ డేటాను స్వాధీనం చేసుకున్నారు, భారీ మొత్తం విమోచన అడిగారు. ఇది ఆసుపత్రిని 15 రోజుల పాటు మాన్యువల్ రికార్డ్ కీపింగ్‌కి మార్చవలసి వచ్చింది, ఇప్పటికే రద్దీగా ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లో అన్ని ప్రక్రియలు మందగించాయి. దీనికి కొన్ని నెలల ముందు డిసెంబర్ 2022లో, ఢిల్లీలోని ఎయిమ్స్ డేటాను చైనీయులు హ్యాక్ చేసి, క్రిప్టోకరెన్సీ రూపంలో రూ.200 కోట్లు డిమాండ్ చేశారు. దుర్బలత్వాలను గుర్తించడానికి మరియు ఉల్లంఘనలను నివారించడానికి డేటా సిస్టమ్‌ల రెగ్యులర్ పర్యవేక్షణ ఆడిటింగ్ కీలకం. బెదిరింపులను పరిష్కరించడానికి భద్రతా చర్యలు నిరంతరం నవీకరించబడాలి. వ్యక్తుల గోప్యత, ఆరోగ్యం శ్రేయస్సుకు హాని కలిగించే సంభావ్యత కారణంగా సున్నితమైన వైద్య డేటా తో కూడిన డేటా ఉల్లంఘనలు ప్రత్యేకించి సంబంధించిన. సంస్థలు ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు ఈ విషయాలను తప్పనిసరిగా తీసుకోవాలి. వ్యక్తిగత సమాచార గోప్యత పరిరక్షణ ప్రథమ కర్తవ్యంగా ప్రభుత్వం భావించాలి.

**డా. యం. సురేష్ బాబు,**

# భద్రతలేని ప్రయాణాలు



విజయనగరం జిల్లా కంటకాపల్లి-అలమండ స్టేషన్ల మధ్య రెండురైళ్ళు ఢీకొని పదమూడుమంది మరణానికి కారణమైన దుర్ఘటనకు మానవ తప్పిదం కారణమని రైల్వే అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ రెండు స్టేషన్ల మధ్యా ఒక రైలు ప్రవేశించిన తరువాత రెండు వైపులా రెడ్ సిగ్నలే పడింది కనుక, ఇది ఆటో సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం వల్ల జరిగింది కాదని నిర్ధారించారు. ఐదునెలల క్రితం ఒడిశాలో మూడురైళ్ళు ఒకదానిమీదకు మరొకటి వేగంగా వచ్చిపడి 275మంది ప్రాణాలు తీసిన ఘోర ప్రమాదం ఈ సందర్భంగా చాలామందికి గుర్తుకు వచ్చింది. ఈ రెండు ప్రమాదాలూ సిగ్నలింగ్ వ్యవస్థతో ముడిపడినవే. కాకపోతే, అది సాంకేతిక లోపంతో జరిగితే, ఇప్పటిది సిగ్నల్ జంప్ వల్ల సంభవించింది.సాంకేతిక వ్యవస్థలన్నీ సక్రమంగానే ఉన్నాయని, వ్యక్తుల కారణంగానే ప్రమాదం సంభవించిందని తేల్చడానికి ఈ మానవ తప్పిదం అన్నమాట వాడుతూంటారు. కానీ, రైల్వే వ్యవస్థ గతంలో కంటే ఎంతో మెరుగుపడిందని, అధునాతన హంగులతో మరింత వేగంగా పరుగులు తీస్తోందని పాలకులు వాదిస్తున్న కాలం కనుక, ఈ రెండు ప్రమాదాలు తీవ్రమైన హెచ్చరికలే. తాజా ఘటనలో మొదటి రైలు ఆ తరువాత ఎందుకు నెమ్మదించింది, రెండోరైలు రైలు అంతవేగంగా ఎలా రాగలిగిందన్న ప్రశ్నలతో పాటు, రెండు ఆటోమేటిక్ సిగ్నల్ పోస్టుల్లో ఉదయంనుంచి బ్లాంక్స్ వస్తున్నందున స్టేషన్ మాస్టరే స్వయంగా వైర్‌లెస్ సెట్‌తో హెచ్చరికలు చేసినట్టుగా వార్తలు కూడా వచ్చాయి. దర్యాప్తులో మరిన్ని విషయాలు తెలియవచ్చును కానీ, మొదటిరైలుకు విద్యుత్ సరఫరా అందక నిలిచిపోవడం, వెనుకవచ్చిన రైలు రెండు రెడ్‌సిగ్నల్స్‌ని దాటి, వేగపరిమితులకు ఏ మాత్రం కట్టుబడకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందన్నది సారాంశం.'కవచ్' అనే స్వదేశీసాంకేతిక పరిజ్ఞానాన్ని గత ఏడాది మార్చిలో సికింద్రాబాద్ సమీపంలోనే రైల్వేమంత్రి స్వయంగా పరీక్షించి చూసి, అనతికాలంలోనే దీనిని అన్ని రైళ్ళలోనూ ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు. రైలు ప్రమాదాలను నివారించే విషయంలో పాలకులు, అధికారులు చెబుతున్నమాటలను జనం నమ్మడం మానేసిన నేపథ్యంలో, కొత్తగా వచ్చిన ఈ చవుకయిన, ఉత్తమమైన వ్యవస్థయినా తమను కాపాడుతుందని ప్రజలు నమ్మారు. ఇప్పుడు ప్రమాదం జరిగిన రెండురైళ్ళలోనూ ఈ వ్యవస్థ లేదు. కూలీలు, పేదలు అధికంగా ప్రయాణించే ప్యాసింజరు రైళ్ళు కనుక వీటికి ఈ రక్షణ కవచం అక్కరలేదని పాలకులు అనుకొని ఉంటారు. ఏ ప్రాతిపదికలమీద, ఎటువంటి ప్రమాదాలను నివారించడానికి కవచ్ అభివృద్ధి జరిగిందో అటువంటి ప్రమాదమే ఒడిశాలో కవచ్ లేనికారణంగా జరిగిన తరువాతయినా తీరు మారాలి కదా? కానీ, ఆ దుర్ఘటన మన కళ్ళను ఏ మాత్రం తెరిపించలేకపోయింది. కవచ్ ఇంకా కొన్ని విలువైన రూట్లకు మాత్రమే పరిమితమైపోయింది. రెండుశాతం రైళ్ళకు కూడా ఈ రక్షణకవచం లేనిస్థితి. ప్రతీ వందేభారత్ రైలుకూ స్వయంగా నరేంద్రమోదీయే పచ్చజెండా ఊపుతున్న దృశ్యాన్ని చూస్తున్నాం. వాటిలో సౌకర్యాల గురించి, వేగం గురించి మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతూ, మరోపక్క బుల్లెట్ రైళ్ళ ప్రతిపాదనలు, ఒప్పందాల గురించి వింటూ ఉంటే ఈ దేశ రైల్వేవ్యవస్థ ఇంతగా మారిందా? అన్న అనుమానం కలుగుతూంటుంది. కానీ, సాధారణ ప్రజలు ప్రయాణించే రైళ్ళు నానాటికీ కుంచించుకుపోతుంటాయి. కరోనా కాలంలో అవసరార్థం తీసుకున్న కొన్ని నిర్ణయాలను అనంతరకాలంలో సడలించకుండా పాలకులు వదిలేశారు. బోగీల సంఖ్య తగ్గించడం, ప్యాసెంజర్ రైళ్ళను ఎక్స్‌ప్రెస్‌గా మార్చడం, జనరల్ బోగీలు ఎత్తివేయడం, కొన్ని స్టాప్‌లు రద్దుచేయడం, రాయితీలు ఎగవేయడం వంటివి అనేకం చూస్తున్నాం. దీనికితోడు, సిగ్నలింగ్, కమ్యూనికేషన్స్ వ్యవస్థలను మెరుగుపరచడం, తగినంతమంది సిబ్బందిని భర్తీచేయడం ఇత్యాది విషయాల్లో ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం అనేక ప్రమాదాలకు దారితీసి, ప్రయాణీకుల భద్రతను ప్రమాదంలో పడవేస్తున్నది. మానవ తప్పిదాన్ని సాధ్యమైనంత పరిమితం చేసే విధంగా సమస్త వ్యవస్థలను ఆ?ధునికీక రించడం, ప్రమాద తీవ్రతను తట్టుకొని నిలిచే బోగీలను ప్రవేశపెట్టడం వంటి చర్యలు సత్వరం జరిగినప్పుడే ప్రయాణీకుల భద్రత సాధ్యం.

# లీడర్ కేంద్రంగా ఓట్లు..

దేశంలో ఒకప్పుడు పార్టీని చూసి జనం ఓటు వేసేవారు. ఆ తర్వాత స్థానిక అభ్యర్థిని చూసి ఓట్లు పడేవి. గతం దశాబ్దకాలంగా దేశవ్యాప్తంగా 'లీడర్' కేంద్రంగా ఓట్లు పడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ విషయంలో ఇప్పటికీ ముందంజలో ఉన్నారని చెప్పొచ్చు. గత రెండు పర్యాయాలు జరిగిన సార్వత్రిక ఎన్నికల సరళిని గమనిస్తే.. మోదీని గెలిపించడం కోసం స్థానిక అభ్యర్థి ఎవరైన్నది చూడకుండా జనం ఓట్లేస్తూ వచ్చారు. ఇదే ట్రెండ్ కొన్ని రాష్ట్రాల్లోనూ కొనసాగింది. ఈ పరిస్థితుల్లో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో వ్యూహంతో ముందుకెళ్లాలని కాంగ్రెస్ పెద్దలు నిర్ణయించినట్టు తెలిసింది. చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది ముందే ప్రకటించడం ద్వారా ప్రయోజనం ఉంటుందని భావిస్తుండగా.. రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల విషయంలో తేల్చకపోవడమే మంచిదని భావిస్తోంది. సాధారణంగా పార్టీ మరోసారి గెలిస్తే సిట్టింగ్ సీఎం కొనసాగుతారు. కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో గెలిచిన తర్వాత ముఖ్యమంత్రులను మార్చిన సందర్భాలు సైతం లేకపోలేదు.తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే.. తెలంగాణలో సీఎం కే. చంద్రశేఖర రావు (కేసీఆర్) ఉద్యమనేతగా తెచ్చుకున్న గుర్తింపుతో 2014లో గెలుపొందగా.. 2018లో ఆయన పనితీరుతో మెప్పు పొంది మరిన్ని ఎక్కువ స్థానాల్లో గెలుపొందారు. స్థానిక అభ్యర్థి ఎవరన్నది చూడకుండా ఈ రెండు ఎన్నికల్లో జనం కేసీఆర్ కోసమే ఓట్లు వేసినట్టు స్పష్టమవుతోంది.మరోసారి ఆయనే సీఎం అభ్యర్థిగా బరిలోకి దిగగా.. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది ప్రకటించకపోయినా బీసీ నేతను సీఎంను చేస్తామంటూ ప్రకటించింది. ఇక కాంగ్రెస్ సీఎం ఫేస్ ఎవరన్నదే ఇప్పుడు చర్చనీయాంశం. మరి ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తుందా.. లేక ఎన్నికల్లో గెలిచిన తర్వాత చూసుకోవచ్చులే అనుకుంటుందా? ఇదే ఇప్పుడు సర్వత్రా ఆసక్తి కల్గిస్తున్న అంశం.కొన్ని సర్వేల అంచనాలతో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్సాహంతో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ.. ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తోంది. చత్తీస్‌గఢ్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ నేతృత్వంలో ఎన్నికల ప్రచారంలో ముందుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల్లో గెలిస్తే మరోసారి ఆయనకే సీఎం సీటు కట్టబెట్టాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ఇదే తరహాలో మధ్యప్రదేశ్‌లో గెలిస్తే మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌కే ముఖ్యమంత్రి పీఠం అంటూ ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.కానీ ఎటొచ్చీ రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లోనే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది పార్టీ అధిష్టానం నుంచి ఎలాంటి సంకేతాలు కనిపించడం లేదు. రాజస్థాన్‌లో ప్రస్తుత ఎన్నికల వ్యవహారం మొత్తం ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ చేతుల మీదుగానే సాగుతున్నప్పటికీ.. అక్కడ పార్టీ గెలిచిన తర్వాత ఆయనే సీఎంగా కొనసాగుతారని చెప్పలేకపోతోంది. సచిన్ పైలట్ రూపంలో పొంచి ఉన్న తిరుగుబాటు ముప్పే ఇందుకు కారణమా అన్న చర్చ జరుగుతోంది. 80వ దశకంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా అర్జున్ సింగ్ ఉన్న సమయంలో ఇదే జరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ఢిల్లీలో రాజీవ్ గాంధీని కలవడానికి వచ్చినప్పుడు, రాజీవ్ ఆయన్ను గవర్నర్‌గా పంపి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా మోతీలాల్ వోరాను నియమించారు. తాజాగా 2005లో సుశీల్ కుమార్ షిండే నేతృత్వంలో మహారాష్ట్రలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చింది. కానీ అధిష్టానం అధికార పగ్గాలను విలాస్‌రావ్ దేశ్‌ముఖ్‌కు అప్పగించింది. ఈ తరహాలో రాజస్థాన్‌లో కూడా జరగవచ్చని, అశోక్ గెహ్లాట్ నేతృత్వంలో పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చినా సరే.. ఆయన్ను సీఎంగా కొనసాగించే అవకాశం ఉండకపోవచ్చని ఏఐసీసీలో జోరుగా చర్చ జరుగుతోంది.అసెంబ్లీ ఎన్నికల్లో సచిన్ పైలట్ సారథ్యంలో పార్టీ గెలుపొందినప్పటికీ.. ఆయనకు సీఎం పదవి దక్కలేదు. సీఎం సీటుపై కన్నేసిన ఆయన మధ్యలో ఓసారి ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నం చేసినప్పటికీ, గెహ్లాట్ చాతుర్యంతో ఆ ముప్పు నుంచి తప్పించుకోగలిగారు. సచిన్ పైలట్‌ను శాంతింపజేసేందుకు అధిష్టానం పెద్దలు ఇచ్చిన హామీలేంటి అన్నవి బయటి ప్రపంచానికి తెలియకపోయినా.. ఏఐసీసీ అధ్యక్ష బాధ్యతల్ని గెహ్లాట్‌కు అప్పగించే ఉద్దేశంతో ఆయన్ను సీఎం పదవి నుంచి కదిలించే ప్రయత్నం అధిష్టానం చేసింది.భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రకారం గెలుపొందిన పార్టీ ఎమ్మెల్యేలు అందరూ కలిసి ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలి. కొన్ని రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది ముందే ప్రకటించినప్పుడు ప్రజామోదం కూడా అందుకు తగ్గట్టే వచ్చినప్పుడు అనివార్యంగా ఆ నేత ముఖ్యమంత్రి అవుతారు. కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలు సమావేశమై ముఖ్యమంత్రి ఎవరన్నది నిర్ణయించే అధికారాన్ని అధిష్టానానికి అప్పగిస్తున్నట్టు తీర్మానిస్తూ ఉంటారు. తద్వారా ఢిల్లీ నుంచి వెళ్లే సీల్డ్ కవర్ ద్వారా సీఎం ఎవరన్నది నిర్ణయించిన సందర్భాలు కూడా కోకొల్లలు. సీఎం పదవి ఎవరిని వరించినా.. వారిని వ్యతిరేకించే వర్గం కూడా కాంగ్రెస్‌లో సిద్ధంగా ఉంటుంది. ఎప్పటికప్పుడు అధిష్టానం పెద్దలను కలుస్తూ సీఎంపై ఫిర్యాదులు చేస్తూ ఆ సీటు నుంచి దింపే ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటుంది.ముందు గెలుపొందితే చాలు.. సీఎం ఎవరన్నది తర్వాత చూసుకోవచ్చు అన్న ధోరణిని అవలంబిస్తోంది. 'లీడర్' కేంద్రంగా జనం ఓట్లేస్తున్న ఈ తరుణంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న వ్యూహం ఫలిస్తుందా.. బెడిసికొడుతుందా అన్నది మరికొద్దిరోజుల్లో తేలనుంది.

## ఓ వైపు కోర్టులు... మరో వైపు ప్రయత్నాలు...

విజయవాడ, నవంబర్ 2, :ఈ సంక్రాంతి.. ఈ దసరాకి.. మరో రెండు నెలలలో.. మరి కొద్ది రోజులలోనే.. అతి త్వరలోనే.. ఇవీ ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విశాఖ నుండి పాలన కోసం పెట్టిన గడువులు, ముహూర్తాలు, చెప్పిన మాటలు. గత రెండేళ్లుగా విశాఖ రాజాధాని అనే మాట వల్లె వేసిన వైసీపీ నేతలు ఈ మధ్య కాలంలో విశాఖ నుండి పాలన అనే కొత్త నినాదాన్ని అందుకున్నారు. అధికారికంగా విశాఖకు రాజధాని తరలింపు కుదిరే అంశం కాకపోవడంతో సీఎం క్యాంపు కార్యాలయం విశాఖకు అంటూ హడావుడి మొదలు పెట్టారు. మాటలైతే ఎప్పటికప్పుడు కోటలు దాటుతున్నాయి. తాడేపల్లి ప్యాలెస్ కాదు.. రిషికొండ ప్యాలెస్ నుంచి జగన్ పాలన అంటూ ప్రసంగాలూ, ప్రకటనలూ దంచేస్తున్నారు. కానీ అందుకు ముహూర్తాలు మారుతున్నాయి. గడువులు మారుతున్నాయి  ఆచరణ మాత్రం అడుగు ముందుకు పడడం లేదు. రిషికొండను తవ్వేసి అక్కడ భారీ నిర్మాణాలు కట్టేస్తున్న సంగతి తెలిసిందే. పేరుకు ఇవ్వన్నీ పర్యాటక శాఖ భవనాలని చెప్పినా.. అవి సీఎం కార్యాలయాల కోసమేనని అందరికీ తెలిసిందే.  వైసీపీ నేతలే ఓపెన్ గా ఈ మాట చెప్పేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు గడువులు మారిన విశాఖ పరిపాలన తరలింపు తాజాగా దసరా నుండి ఈ డిసెంబర్ కి మారిన సంగతి తెలిసిందే. అయితే  ఇప్పుడు ఈ డిసెంబర్ లో సీఎం విశాఖకు మకాం మార్చడం కష్టమే అన్న భావనే అందరిలో వ్యక్తం అవుతోంది.  విశాఖకు తరలి వెళ్లాలంటూ ప్రభుత్వం అక్కడ పరిపాలనకు అనువైన భవనాలు చూడాలని ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇప్పటికే విశాఖలో పర్యటించి నివాస యోగ్యమైన భవనాలను ఎంపిక చేసింది. ఆ మాటకొస్తే కమిటీ ఏర్పాటుకు ముందే వైసీపీ నేతలు ఇక్కడ భవనాలను వెతికి పెట్టారు. ఇక రుషికొండ మీద నిర్మిస్తున్న భవనాలలలో కొన్నింటిలో సీఎం క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అయితే, రుషికొండ మీద భవనాలంటే తొలి నుండి ఎన్నో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే రుషికొండపై భవనాలపై పిటిషనర్లు కోర్టుకు వెళ్లారు. రుషికొండ మీద కోర్టు అనుమతికి విరుద్ధంగా అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారని గతంలో కోర్టుకు వెళ్ళిన పిటిషనర్లే ఇప్పుడు మరోసారి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తలుపు తట్టారు. గతంలో రుషికొండపై 9.88 ఎకరాలలో తవ్వకాలకు పర్యావరణ శాఖ అనుమతిస్తే.. ఏకంగా 20 ఎకరాలలో తవ్వకాలు చేపట్టారు. ఇదే విషయాన్ని అప్పుడు పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో కేంద్ర బృందం పరిశీలించి అక్రమ తవ్వకాలు నిజమేనని నివేదికను హైకోర్టుకు అందజేసింది.మరి ఆ నివేదిక ఏమైందో తెలియదు.. చర్యలు ఎందుకు తీసుకోలేదో తెలియదు. కాగా, ఇప్పుడు మరోసారి అదే పిటిషనర్లు రుషికొండ మీద అక్రమ కట్టడాలు అంటూ హైకోర్టుకు వెళ్లగా.. కేంద్ర బృందాలతో మరోసారి సర్వే చేయించాలని కోర్టు ఆదేశించింది. అలాగే గతంలో ఇచ్చిన అక్రమ తవ్వకాల నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించింది. మొత్తంగా త్వరలోనే బృందాలు మళ్ళీ విశాఖకు వచ్చి ఈ నిర్మాణాలను పరిశీలించనున్నాయి. అనుమతులకు మించి తవ్వకాలు జరిపారని ఇప్పటికే కేంద్ర బృందాలు నివేదిక ఇవ్వగా.. ఇప్పుడు పరిశీలినకు రానున్న బృందాలు కూడా అనుమతికి మించి నిర్మాణాలు కూడా జరిపారని నివేదిక ఇవ్వడం గ్యారంటీ. ఎందుకంటే అక్కడ పర్యాటక భవనాలకు సరిపడా నిర్మాణాలు కట్టాల్సిన చోట.. సీఎంఓ కోసం సుమారు రూ.500 కోట్లతో భారీ ప్యాలెస్  నిర్మాణం జరుగుతోంది. ఇది నిబంధనలకు విరుద్ధం. కనుక కేంద్ర బృందం రేపు ఎలాగూ నివేదికలో కోర్టుకు అదే చెప్పనుంది. దీంతో కోర్టు ఆదేశాలు కీలకం కానున్నాయి.రుషికొండపై భవనాలు నిబంధనలుకు విరుద్ధమైతే అది సీఎంఓకు పనికి రాదని తీర్పు రానుంది. అసలు ఈ నివేదిక  విచారణకు ఎంత లేదన్నా  నెల రోజులకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది.  ఈ లోగా డిసెంబర్ కూడా వచ్చేస్తుంది. సీఎంఓ తరలింపుకు కనీసం నెల రోజుల సమయం కావాలి. ఈ నెలలోనే అది మొదలైతే తప్ప డిసెంబర్ లో అక్కడ నుండి పరిపాలన మొదలయ్యే అవకాశం ఉండదు. కానీ ఇప్పట్లో ఈ వ్యవహారం తేలే పరిస్థితి కనిపించడం లేదు. సీఎంఓ ఒక్కటే రుషికొండపై ఏర్పాటు చేయాలని చూస్తుండగా.. మిగతా అధికారులకు నగరంలో పలు చోట్ల నివాసాలు వెతికి పట్టుకున్నారు. సీఎంఓను కూడా నగరంలో ఎక్కడో ఒక చోట భారీ కార్యాలయంలో ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ, జగన్ అందుకు సుముఖంగా లేరు. దీంతో విశాఖ నుంచి పాలన ముహూర్తం మరో సారి వాయిదా తప్పదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# చీరాలను పారిశ్రామిక నగరంగా చేయాలి

## సిపియం పట్టణ కార్యదర్శి ఎన్.బాబూరావు



చీరాల, నవంబర్ 02, ప్రజాపాలన : చీరాలపట్టణాన్ని పారిశ్రామిక వంతం చేయాలని, పట్టణంలో మౌలిక సదుపాయాలు మెరుగు పరచా లని, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, పట్టణంలో మౌలిక వసతులు కల్పించాలని,సిపిఎం చీరాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, నవంబర్ 3, 4 తేదీలలో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు, సీపీఎం చీరాల పట్టణకార్యదర్శి నలతోటి బాబూరావు తెలిపారు. పేరాల సీఐటీయూ కార్యాలయంలో జరి గిన విలేకరుల సమావేశంలో, పలువురు సిపిఎం నాయకులు మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమకాలంలో ఘనమైన పాత్ర పోషించిన చీరాలలో, ప్రస్తుతం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందన్నారు. ఎప్పుడో ఏర్పాటు చేసిన ఐ.ఎల్.టి.డి కంపెనీ ఆధారంగా, వేలాదిమందికి ఉపాధి దొరికి, అనేకమంది చీరాలకు వలస వచ్చారన్నారు. కానీ ఈ కాలంలో ఉపాధి తగ్గి, కార్మికుల సంఖ్య 2000 లోపుకు తగ్గిందని, కేపాల్ ఆయిల్ మిల్లు, బ్రహ్మాస్ ఆయిల్ మిల్లులను మూసేయటంతో, పలువురు ఉపాధి కోల్పోయి, అవస్థలు పడుతున్నారన్నారు. ఆటోనగర్ 1985 నుండి పునాదిరాళ్ల కే పరిమితమైందని, వాడరేవులో పోర్టు,హార్బర్ నిర్మాణం కలగానే మిగిలిందన్నారు.ఒకప్పుడు పరిశ్రమ ల కేంద్రమైన చీరాల, ప్రస్తుతం ఉపాధి కోసం, వలసలు పోయే స్థితిలో ఉందని,చీరాలను పారిశ్రామిక వంతం చేసి, ప్రజలకు ఉపాధి కల్పిం చాలని కోరారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, నవంబర్ 3,4 తేదీలలో పట్టణంలో పాదయాత్ర నిర్వహిస్తుందని, ఈ పాదయాత్రలను జయ ప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. అలాగే నవంబర్ 8వ తేదీన, రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్రంలో విభజన హామీలను అమలు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని, ఎస్‌టి, ఎస్ సి, బీసీల సంక్షేమానికి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, నిరుద్యోగ సమస్యపై రాష్ట్ర బస్ జాతా, చీరాల వస్తున్న సందర్భంగా, చీరాల గడియారస్తంభం సెంటర్లో జరిగే బహిరంగ సభకు, పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరా రు. ఈ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు వి.శ్రీనివాసరావు, ఎమ్.ఏ.గఫూర్, డి.రమాదేవి తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి నలతోటి బాబూరావు, సిపిఎం నాయకులు పి.కొండయ్య, ఏం.వసంతరావు, ఎల్.జయరాజు తదిత రులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వాసుపత్రికి ఏమైంది..?

కర్నూలు, నవంబర్ 2 :ఏడు జిల్లాలకు ప్రధాన వైద్య కేంద్రమైన కర్నూలు సర్వజన ఆస్పత్రిలో ఏం జరుగుతోంది? రోగులకు అత్యంత కీలకమైన ఎంఆర్ఐ, సిటీ స్కాన్ సెంటర్లను అధికారులు ఎందుకు సీజ్ చేశారు? రోగులు పడుతోన్న బాధలు.. ఈ వివరాల్లోకెళ్తే.. కర్నూలులోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఏడు జిల్లాలకు అతి కీలకమైన ప్రభుత్వ ఆసుపత్రి. ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు అనంతపురం, కడప, ప్రకాశం, బళ్ళారి, మహబూబ్‌నగర్, రాయచూరు జిల్లాల నుంచి నిత్యం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి వైద్యం కోసం రోగులు వస్తుంటారు. ఎమ్మారై, సిటీ స్కాన్ అనేటివి కీలకమైనవి ఖరీదైనవి కూడా. వీటి ద్వారా రోగి స్థితిని తెలుసుకునేందుకు ప్రభుత్వం ప్రైవేటుకు అప్పగించింది. ఎమ్మారై సెంటర్ ని ప్రమోదిని సంస్థకి, సిటీ స్కాన్ సెంటర్ ని రాజ డయాగ్నస్టిక్ సెంటర్ కి ప్రభుత్వం అప్పగించింది. ఒక రోగికి ఒక ఎమ్మారై లేదా సిటీ స్కాన్ చేస్తే కొంత మొత్తాన్ని ప్రభుత్వము ఆయా సంస్థలకు చెల్లిస్తోంది. ఒక్కొక్క ఎమ్మారై లేదా సిటీ స్కాన్ కి ఎంత అనేది అధికారులు బయటకు చెప్పడం లేదు. మిషన్లు ఏర్పాటు చేయడం వాటి నిర్వహణ కరెంటు బిల్లులు ఇతర ఖర్చులు అన్నీ ఆ సంస్థలు భరించాలి.కానీ గత నాలుగు సంవత్సరాలుగా ఆ సంస్థలు కరెంటు బిల్లులు చెల్లించలేదు. రెండు సంస్థలు కలిపి 70 లక్షల పైగా విద్యుత్ బకాయిలు ఉన్నాయి. ఆసుపత్రి అధికారులు జిల్లా కలెక్టర్ సహా ఎన్నోసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆ సంస్థలు స్పందించడం లేదు. పైగా ఎమ్మారై సిటీ స్కాన్ కేసులు వాస్తవాని కంటే ఎక్కువగా చేసినట్లు చూపించి ఎక్కువ మొత్తంలో డబ్బులు డ్రా చేస్తున్నట్లు కూడా కలెక్టర్ డాక్టర్ జి సృజన, హాస్పిటల్ సూపరిండెంట్ లు డాక్టర్ వెంకట రంగారెడ్డి, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ల దృష్టికి వచ్చింది. ఏదో పెద్ద గోల్మాల్ జరుగుతున్నట్లుగా కూడా అధికారుల దృష్టికి వచ్చింది. దీనిపై మొత్తం విచారణ జరగాలని, భావించి ఆ రెండింటిని సీజ్ చేశారు. దీంతో సిటీ స్కాన్ ఎమ్మారై చేయించుకోవాల్సిన రోగుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. రోగులు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు చేసినట్లు కలెక్టర్ సృజన సూపరింటెండెంట్ లు వెంకట రంగారెడ్డి ప్రభాకర్ రెడ్డి లు తెలిపారు.రాత్రింబవళ్లు సిటీ స్కాన్, ఎమ్మారైలు చేయరు. 24 గంటలు రౌండ్ ది ఇయర్ పనిచేసిన కూడా 48 కేసులకు మించి చేయలేరు. కానీ రోజుకు 100 కేసులు చేసినట్లు రికార్డుల్లో చూపించి డబ్బులు డ్రా చేసుకుంటున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది దీనిపై కూడా ఇంటర్నల్ గా విచారణ జరుగుతున్నట్లు సమాచారం. పైగా గత కొన్నేళ్లుగా చెల్లించాల్సిన కరెంటు బకాయిలు చెల్లించకపోవడం కూడా ఈ ప్రైవేట్ సంస్థల దోపిడీకి నిదర్శనంగా భావిస్తున్నారు. సిటీ స్కాన్ ఎమ్మారై సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో నిలిచిపోవడంతో వివిధ ప్రజా సంఘాలు ధర్నా చేసేయి. వెంటనే ప్రత్యామ్నాయ మార్గం చూడాలని డిమాండ్ చేశాయి. ఇదే రేట్ల ప్రకారం ఇతర డయాగ్నస్టిక్ సెంటర్ ల నుంచి ఎమ్మారై సిటీ స్కాన్ సేవలు రోగులకు అందిస్తామని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి రోగులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచిస్తున్నామని కలెక్టర్ డాక్టర్ జి సృజన తెలిపారు.



















## చదువు మధ్యలో ఆపేసిన వారికి ఓపెన్ టెన్త్, ఇంటర్ సువర్ణ అవకాశం: జిల్లా సమన్వయకర్త శ్రీనివాసరెడ్డి



చీరాల, నవంబర్ 02, ప్రజాపాలన : చదువు మధ్యలో ఆపేసిన వారికి ఓపెన్ టెన్త్, ఇంటర్ సువర్ణ అవకాశం అని, ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రకాశం, బాపట్ల జిల్లాల, జిల్లా సమన్వయకర్త బి.శ్రీనివాసరెడ్డి అన్నారు.చీరాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణం లో గల, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రకాశం,బాపట్ల జిల్లాల, జిల్లా సమన్వయకర్త బి.శ్రీనివాసరెడ్డి, రాష్ట్రవ్యాప్తంగా అమలు పరచబడుతున్న ఏ.పీ.ఓ.ఎస్.ఎస్.ఆఫర్ చేస్తున్న టెన్త్, ఇంటర్ కోర్స్ ల అవగాహన సదస్సులలో భాగంగా, ఆ కోర్సుల యొక్క ప్రత్యేకతలు వివరించారు.వివిధ కారణాలవలన చదువుమధ్యలో ఆపివేసినవారికీ, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు వారి అర్హతల పెంపుదల కోసం,గృహిణులు,రోజువారీ క్లాసులకు అటెండ్ కాలేని వారికి, కేవలం 14 సంవత్సరాలు నిండిన తర్వా త, విద్యార్హతలతో సంబంధం లేకుండా, నేరుగా పదో తరగతి, తదుపరి ఇంటర్ పరీక్షలు రాయవచ్చున్నారు.అతి తక్కువ ఫీజులతో పూర్తి చేసుకునే సదవకాశం గురించి వివరించారు. ఆయా కోర్సుల వివరాలు తెలిపే పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సిబ్బందిని శ్రీనివాసరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో చీరాల శ్రీ మేధావి జూనియర్ కాలేజ్ డైరెక్టర్ యం.వి. దుర్గాకుమార్, పట్టణ, పరిసర ప్రాంతాలలోని స్టడీ సెంటర్ల, జిల్లా పరిషత్ హైస్కూల్స్, చినగంజాం, ఈపూరుపాలెంల సమన్వయ కర్తలు, ఓపెన్ స్కూల్ సిబ్బంది సైకమ్ శ్రీనివాస్, ఎం.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి మందిర నిర్మాణానికి శంకుస్థాపన పూజలు



వేటపాలెం, నవంబర్ 02, ప్రజాపాలన : వేటపాలెం మండలం కొణిజేటి చేనేతపురికాలనీలో, శ్రీలక్ష్మి గణపతి మందిర నిర్మాణ కమిటీ ఆధ్వ ర్యంలో, శ్రీ లక్ష్మి గణపతి దేవాలయ నిర్మాణానికై, శంకుస్థాపన ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధు లు మాట్లాడుతూ, ఎంతోకాలంగా తమ కాలనీవాసులు ఎదురు చూస్తున్న గణపతి మందిర నిర్మాణాన్ని, చీరాల శాసనసభ్యులు కరణం బల రామకృష్ణమూర్తి, ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ల సహకారంతో, తమ కాలనీలో నిర్మాణం చేయనుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే మందిర నిర్మాణాన్ని పూర్తిచేసుకుని, పండుగ వాతావరణంలో, ప్రత్యేకపూజలు నిర్వహించి, ముఖ్యనేతలను ఆహ్వానించి, ప్రారం భోత్సవం చేస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు దోగుపర్తి జయ రామలింగం, సెక్రటరీ కొమ్మన వెంకటేశ్వరరావు, సభ్యులు పల్ల శివనారాయణ, తనికంటి సంజీవ, సజ్జా మృత్యుంజయుడు, చిన్నరాయుడు, అయ్యప్ప, ఫణిదపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కు పెరీరా స్కూల్ విద్యార్థుల ఎంపిక



చీరాల, నవంబర్ 02, ప్రజాపాలన : మహారాష్ట్ర దొండచ్చా గ్రామంలో, ఈ నెల మూడు, నాలుగు తేదీలలో జరుగుతున్న, జాతీయస్థాయి టెన్నిస్ క్రికెట్ బాల్ టోర్నమెంట్ కు, చీరాల పెరీరా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు టీ.పృథ్వి, డి.బంగారు బాబు, డి.సూర్యా సుహాస్, పి.సంతోష్ లు ఎంపికయ్యారు. ఈ నలుగురు బాగా ఆడాలని, జాతీయ స్థాయి పోటీలలో రాణించి, స్కూలుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, బాపట్ల జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ సెక్రెటరీ, ప్రిన్సిపాల్ సుప్రసన్న పిలుపునిచ్చారు. అభినందన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జయ లక్ష్మి, పి.ఈ.టీ. జి.శాంతివరప్రసాద్, స్కూల్ స్టాఫ్ మెంబర్స్,జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు, అభినందనలు తెలియజేస్తూ, జాతీయ స్థాయి పోటీలలో పతకాలు సాధించి, చీరాలకు పేరు ప్రతిష్టలు తెస్తారన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.

## సైకో పాలనకు చరమగీతం పాడుదాం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 2 (ప్రజా పాలన ప్రతినిధి.): తప్పుడు కేసులతో టీడీపీ నేతల్ని వేధించే తప్పుడు పాలనను అంతమొందిద్దామని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు.అధికారంలోకి వచ్చాక ప్రపంచంలో ఎక్కడా లేని మద్యం బ్రాండ్ల తీసుకొచ్చారు,మద్యం అమ్మకాల్లో "క్యాష్ అండ్ క్యారీ" విధానంతో లక్ష కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి చంద్రబాబు మధ్యంలో అక్రమాలకు పాల్పడ్డారని కేసు పెట్టడం విచిత్రం అన్నారు.ఈ మేరకు చంద్రబాబు,కొల్లు రవీంద్రల పై తప్పుడు కేసు పెట్టడాన్ని నిరసిస్తూ నరసరావుపేట టీడీపీ కార్యాలయం వద్ద బీసీ టీడీపీ శ్రేణులతో కలిసి ఆందోళన చేపట్టారు.కల్తీ మద్యంతో దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యం దెబ్బ తీసి,30 వేల మంది మహిళల మాంగళ్యాలను జగన్ రెడ్డి తెంచాడని మండిపడ్డారు.బడుగు,బలహీన రక్తాన్ని జలగలా తాగుతూ తాడేపల్లి కొంప నింపుకుంటున్నాడన్నారు.కొల్లు రవీంద్ర పై కేసు నమోదు చేయడం బడుగు బలహీన వర్గాలను అణచి వేసే కుట్రలో భాగమే అన్నారు.జగన్ రెడ్డి కుట్రలను,కుతంత్రాలను ఎదురించి చంద్రబాబు ఆ ద్వర్యంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటాం అని డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్,ఉపాధ్యక్షులు నల్లమేకల వెంకటేశ్వర్లు,రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి జరీనా సుల్తానా,రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పాదర్తి రాజేశ్వరి,బిసి సెల్ జిల్లా అధికార ప్రతినిధి కొర్నెపాటి సంజీవరావు,రైతు నాయకులూ కొల్లి వెంకటేశ్వర్లు,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావు,జిల్లా మహిళా నాయకురాళ్లు రమాదేవి,రమణమ్మ,ఆదిలక్ష్మి,నియోజకవర్గాల తెలుగు మహిళా అధ్యక్షురాళ్లు జల్లిపల్లి శేషమ్మ,అమరా రమాదేవి,ముప్పూరి చౌడమ్మా,చల్లా అనుపకల తదితర మహిళలు పాల్గొన్నారు.

## బాబుని గెలిపిద్దాం...భవిష్యత్తుని నిర్మించుకుందాం...



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి.)నరసరావుపేటలో ఒక నియంత ఉన్నాడు.సొంత మనుషులు సొంత పార్టీ వారి ఆస్తుల్ని కూడా కబ్జా చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నాడు.ఆ నియంతని నేల కూల్చి చంద్రన్న పాలనను తెచ్చుకుందామని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు.నరసరావుపేట పట్టణంలో స్థానిక 24 వార్డ్ నందు రవిళ్ళ నాగేశ్వరరావు, స్థానిక నాయకులు ఆధ్వర్యంలో "బాబు షూరిటీ.. భవిష్యత్తుకి గ్యారంటీ" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు.నియోజకవర్గంలో వైసిపి అరాచకాలు భరించలేక ఇప్పటికే వైసిపి కోసం పని చేసిన నాయకులు సైకిల్ ఎక్కడానికి సిద్ధంగా ఉన్నారన్నారు..చంద్రబాబు పై కేసు పెట్టి 53 రోజులు జైల్లో ఉంచినా...బయటికి పులిలా వచ్చి తిరుగుతుంటే జగన్ రెడ్డి మాత్రం తాడేపల్లిలో దుప్పట్లో కప్పుకుని వణుకుతున్నాడు అన్నారు.చంద్రబాబు ప్రపంచాన్ని చూడలేక మొన్న మద్యం పై కేసు...ఈ రోజు ఇసుకలో ఏదో జరిగిందంటూ కేసు పెట్టారని ఎద్దేవా చేశారు.మధ్యంలో గాని,ఇసుకలో గాని దోచుకున్నది ఎవరని చిన్న పిల్లాడిని అడిగినా ఇట్టే సమాధానం వస్తుందని అన్నారు.మిస్టర్ జగన్ రెడ్డి ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో...రేపు ఎన్నికల్లో పసుపు జెండా ఎగరబోతోంది..చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారు అని చాలెంజ్ చేశారు.చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా నడిచే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఐదు కోట్ల ఆంధ్రులు ఎదురు చూస్తున్నారని డా.చదలవాడ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 2:సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ మరియు లయన్స్ క్లబ్ భీమిలి సెంటినియల్ అధ్యక్షులు కోటా మల్లిఖార్జున్ , లాయర్ పార్వతీశం ఆధ్వర్యంలో సుమారు 30 వేల రూపాయలతో ఇంటింటికీ వెళ్లి వేన్ తో తడి చెత్తను పొడి చెత్తను సేకరించి వాహనం మీద తరలించే జి.వి.యం.సి ఉద్యోగులకు యూనిఫాం లను ముఖ్య అతిథిగా పాల్గొన్న కమిషనర్ బొడ్డేపల్లి రాము చేతుల మీదుగా అందించారు. ఆయన మాట్లాడుతూ ఇది వరకులా తడి పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి తరలించేవారు ఇక పై మొత్తం చెత్తను కలిపి విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన జిందాల్ గ్యాస్ తయారీ కంపెనీకి తరలించవచ్చు అని తెలిపి ప్రజలందరూ చెత్తను సేకరించే ఉద్యోగులకు సహకరించాలని ఇళ్ళలో దోమలు చేరనియకుండ జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలందరూ కూడా ఇలా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వలన డెంగ్యూ మలేరియా జ్వరాలను అరికట్టవచ్చును తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ అవనపు అప్పలనాయుడు , సేనటారి ఇనస్పెక్టర్ శ్రీనివాస్ , ఫ్రెండ్స్ అసోసియేషన్ సన్నీ , వైస్ ప్రెసిడెంట్ సింఘురి ఆనందరావు , కోట పద్మా రాణీ, ట్రెజరర్ బోండా బాలాజీ సభ్యులందరూ హాజరయ్యారు.

## మార్కెట్ యాడ్ చైర్మన్ పదవికి రాజీనామా..... పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతా..: ఎస్ ఏ.హనీఫ్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నానని పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతానని నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఏ అనీఫ్ అన్నారు. గురువారం మార్కెట్ యాడ్ కాంప్లెక్స్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవీ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి ప్రోటోకాల్ విషయంలో అధికారులు పాటించడ లేదని అన్నారు. కొన్ని కారణాల వలన ఇబ్బంది గా గురి అయ్యానని అన్నారు కొన్ని సమయాలలో స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని అయినా ప్రోటోకాల్ విషయంలో పాటించక లేకపోవడం వలన రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే పనిచేస్తానని పట్టణ అధ్యక్ష పదవిలో కొనసాగుతానని అనీఫ్. తెలిపారు

## బాబే భవిష్యత్తుకు గ్యారంటీ



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి :కడప జిల్లా బద్వేల్ లో బాబే మన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పట్టణంలోని 19వ వార్డు విద్యానగర్ లో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ టిడిపి ఇన్చార్జి రితిష్ రెడ్డి ఆధ్వర్యంలో మాచుపల్లి లక్ష్మీదేవి ఇంటింటికి తిరిగి తెలుగుదేశం మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పార్టీ ప్రజలకు అందించే సేవలను సంక్షేమాలను ఆమె వారికి వివరించి చెప్పారు. యువత భవిష్యత్తు బాగుపడాలన్నా, నేటి స్త్రీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్రం బాగుపడాలన్న తెలుగుదేశం ప్రభుత్వం రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఆదూరి నాగరత్నమ్మ ఆదిలక్ష్మమ్మ పసుపుల లచ్చమ్మ తిరుపలమ్మ ప్రమీల సాంబశివారెడ్డి ఓబులేసు రెండ్ల సుదర్శన్ గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ



నరసాపురం, నవంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమం గురువారం పట్టణంలోని 3వ వార్డు పొన్నపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామ రాజు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని వాటిలోని ఇంటింటికి వెళ్లి మినీ మహానాడులో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకంలోని అంశాలను వాటి ద్వారా మహిళలకు, రైతులకు, యువతీ యువకులకు చేకూరనున్న లబ్ధిని కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. భవిష్యత్తకు గ్యారెంటీ బాండ్లను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, పొన్నాల నాగబాబు, బస్వాని నాగమణి, తిరుమాని రాజు, కొప్పాడి సత్యనారాయణ, నాగిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి సమస్యకు పరిష్కారం



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్. :మండలం కేసానుపల్లి గ్రామంలోని సర్పంచ్ త్రాగు నీటి సమస్య కు పరిష్కారం చూపారు. ఎమ్మెల్యే కాసుకు త్రాగు నీటి కోసం విన్నవించడం జరిగింది. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఎంపీపీ మరియు అధికారులకు చెప్పి మూడురోజుల్లో పనులు పూర్తి చేయవలసినదిగ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎంపీపీ బోరేవేల్ వేయించడం జరిగింది. త్రాగునీటి సమస్యను పరిష్కరించిన శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో దాచేపల్లి ఎంపీపీ శ్రీమతి కటకం జయశ్రీ బ్రహ్మానాయుడు , జడ్పీటిసి శ్రీమతి ములగొండ్ల కృష్ణకుమారి ప్రకాష్ రెడ్డి , సర్పంచ్ శ్రీ వినుకొండ కోటేశ్వరరావు ఎంపీటీసీ చెట్టిపోగు ఏసుదాసు , ఉల్లేరు హనుమంతరావు, కోటేశ్వరరావు , మొమిన్ నాగుల మీరా తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధ



ప్రజా పాలన. బద్వేల్ ప్రతినిధి :కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డు గూడెం లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులలో నెలకొన్న పరిస్థితు లను ప్రజల నుండి ఆమె తెలుసుకుని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఏ విధంగా లబ్ధిదారులకు చేరుతున్నాయో వాటిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు మండల స్థాయి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చెందాలి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్





కంచికచర్ల నవంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధిపట్టణం లోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ మలక్ బషీర్ అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొ న్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామా ల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి జనాభా ప్రాతిపదికన అభి వృద్ధి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ప్రతి ఇంటికి కుల, మత, రాజకీయ పార్టీల భేదా లు లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. అదేవిధంగా గ్రామాల్లో మిగిలి ఉన్న పను లపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేస్తామన్నారు. గ్రామా ల్లో చేయాల్సిన పనులపై వాటికి అవసరమైన నిధు లపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని అధికారు లు ఎమ్మెల్సీ ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి సర ఫరా పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు కేటాయించడం జరుగుతుందని తెలి పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చే యాలన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బండి మల్లికార్జునరావు, వెలగలేటి మాధవి, జడ్పీటిసి వే ల్పుల ప్రశాంతి, సర్పంచ్ వేల్పుల సునీత, ఉపసర్పం చ్ వేమా సురేష్ బాబు, ఎంపీడీవో శిల్ప, పలువురు స ర్పంచులు, ఎంపీటీసీసభ్యులుతదితరులుపాల్గొన్నా రు

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష స మావేశంలోఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రా వు



చందర్లపాడు నవంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మం డల పరిధిలోని తోటరావులపాడు గ్రామంలో గడపగ డపకు మన ప్రభుత్వ కార్యక్రమం పై సమీక్ష సమావే శాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎ మ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు పాల్గొని మా ట్లాడుతూప్రజల పట్ల బాధ్యతతో, నిబద్ధతతో ప్రతి గ డపకు వెళ్ళాం జగనన్న ప్రభుత్వం ద్వారా ఆయా కు టుంబాలకు సంక్షేమ పథకాలు నుండి అందిన లబ్ధిని వివరించాంఅన్నారుగడపగడపకు –మన ప్ర భుత్వం" కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన ప్రతి స మస్యను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసు కుంటున్నా మన్నారు సాంకేతిక కారణాలవల్ల పథకాలు ఆగిపో యిన వారిని గుర్తించివారికి లబ్ధి జరిగేలా కృషి చేస్తు న్నామన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, స్థాని క ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచి వాలయ సి బ్బంది వాలంటీర్లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, తదితరులు పాల్గొన్నారు

## అతి త్వరలో టిట్కో గృహాలు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట నవంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణ పరిధిలో



బలుసుపాడు రోడ్ల గల టిడ్కో ఇళ్ల గృ హ సముదాయాన్ని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభా ను పరిశీలించారు గృహాల కు విద్యుదీకరణ ప్లంబింగ్ తదితర పనులను టెంకా య కొట్టి ప్రారంభించారుఈ సందర్భంగా ఉ దయభా ను మాట్లాడుతూ బలుసు పాడు రోడ్డులో టీడ్కో గృ హాలు అన్ని సౌకర్యాలు ఏ ర్పాటు చేసి డిసెంబర్ చివ రినాటికి లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. గ తంలో తెలుగుదేశం పా ర్టీ వారు భూములు ఇచ్చిన యజమానులకు, నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టి వారికి డబ్బులు చెల్లించ కపోవడంతో జగనన్న ప్ర భుత్వం అధికారంలోకి వచ్చి న తర్వాత ఆ బకాయిల ను చెల్లించడం జరిగిందన్నా రు.అందువల్లనే ఇంతకా లం జాప్యం జరిగిందని దా నిని ప్రజలందరూ గమనిం చాలన్నారు. నేడు టీడ్కో గృహాల సముదాయం వద్ద రోడ్లు,డ్రైన్లు, త్రాగునీరు, విద్యుదీకరణ తదితర మౌలి క సదుపాయాలు అన్ని ఏర్పాటు చేసి త్వరలో లబ్ధి దారులకు అందజేయడం జరుగుతుందని తెలిపా రు.ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,మార్కెట్ యా ర్డ్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరా వు, మున్సిపల్ వైస్ చై ర్మన్ తుమ్మల ప్రభాకర్,దుర్గ గుడి దేవస్థానం పాలక మండలి సభ్యులు నంబూరి రవి,కౌన్సిలర్లు సాదుపా టి రాజు,తన్నీరు నాగేంద్ర,ఎస్టి విభాగం అధ్యక్షులు బా ద్దు నాయక్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు పింగళి నరసిం హ రెడ్డి,గోలి శ్రీనివాస్ నాయ కులు జంగాల వాసు, జన్ భాషా తదితర ముఖ్య నా యకులు పాల్గొన్నారు

## దళిత క్రైస్తవలకు ఎస్సీ హెూదా కల్పించాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య ని కలిసిన అట్లూరి విజయ్ కుమార్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 2 (ప్రజా పాలన ప్రతినిధి.): భారత జాతీయ దళిత క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో అట్లూరి విజయ్ కుమార్ నాయకత్వంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య ని కలిసి దళిత క్రైస్తవ హక్కుల కోసం దళిత క్రైస్తవులను ఎస్సీ గా గుర్తించాలని అర్జీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఎన్నో సంవత్సరాలుగా దళిత క్రైస్తవులను ఎస్సీ హెూదా కల్పించాలని ప్రయత్నం చేస్తున్న దళిత క్రైస్తవ సోదరులు సపోర్టుగా మా నాయకులు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఇటీవల అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగినది, కేంద్ర ప్రభుత్వం ఈ యొక్క బిల్లును ఆమోదించకుండా క్రైస్తవులకు మరియు మైనారిటీలకు అన్యాయం చేస్తుందని బాధను వ్యక్తపరుస్తున్నాము మా పార్టీ నుంచి మీ యొక్క సమస్తకు మద్దతుగా మా సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీ అన్నారు, ఈ ప్రోగ్రాం జాతీయ కోఆర్డినేటర్ అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశంలో అన్యాయాన్ని దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయాన్ని గత 18 సంవత్సరాల నుండి దళిత క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీస్తున్న బిజెపి ప్రభుత్వంపై అనేక మారుల విన్నవించినా కుదరక ఎన్నో రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉద్యమాలను చేపట్టామని దళితులని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను క్రిస్టియన్ మైనారిటీలను పట్టించుకోక అంతేకాక ఏదైతే దళితులు అనుభవిస్తున్న వివక్షను తొలగించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని గల మెత్తి చాటడం కోసం దళితులంతా ఏకమై ఇటీవల చలో ఢిల్లీ కార్యక్రమ%శీ% చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల దళిత క్రైస్తవులు పాల్గొని కార్యక్రమాన్ని పూర్తి చేసి ప్రధానమంత్రి గారికి, కేంద్ర హెూం మంత్రి గారికి లేఖలు ఇవ్వడం జరిగింది అని అన్నారు, మీ యొక్క మద్దతును తెలియజేసినందుకు ధన్యవాదాలు చెబుతూ క్రైస్తవులు అందరం కూడా మీకు కృతజ్ఞులుగా ఉండి మా దళిత క్రైస్తవుల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించినందుకై మీకు మీ ప్రభుత్వానికి మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాల్వ చిన్న బాబు, జిల్లా అధ్యక్షులు ఘంటసాల ధర్మారావు , జిల్లా అధ్యక్షులు జల్ది మోజెస్ , రాష్ట్ర కార్యదర్శి పల్లపు విజయ్ కుమార్ మరియు రాష్ట్ర ఎంఆర్పిఎస్ , రాష్ట్ర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారులి.

## ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా రూ.17.25 లక్షలు రూపాయలు చెక్కులను పంపిణీ



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 2 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (%జవీ=ఖీ%) చెక్కులను నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. బుధవారం నరసరావుపేట లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 17 మంది లబ్దిదారులకు 17 లక్షల 25 వేల రూపాయల చెక్కులను నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని డా.గోపిరెడ్డి భరోసా ఇచ్చారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## అక్షయ పాత్ర ఫౌండేషన్ , గంభీరం , ఆనందపురం జాగృతి యాత్ర





భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 2:జాగృతి సేవాసంస్థ వారి ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలనుండి జాగృతి యాత్రను నిర్వహించుచున్నారు. ఈ యాత్రలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పారిశ్రామిక రంగములో ఆసక్తిగలిగిన 550 మంది యువతీ, యువకులు జాగృతియాత్రలో 25 దేశాలనుంచి పాల్గొన్నారు. . ఈ సంవత్సరం ప్రత్యేకత ఏంటి అంటే ఈ యాత్ర లో జి-20 దేశాల సభ్యులు పాల్గొన్నారు. ఈ యాత్ర ముంబయినగరంలో ఈ నెల 28 వ తేదీన ప్రారంభమై, దేశములోని 10 మహానగరాలను సందర్శించేదానికోసం 18 భోగీలు కలిగిన ఒక ప్రత్యేక ట్రైన్ లో ఈ రోజు అనగా 02వ తేదీ ఉదయం 11.30 గం.కు విశాఖపట్నం లో గల అక్షయపాత్ర ఫౌండేషన్ , గంభీరం వంటశాల కు చేరుకుంటారు. ఈ వంటశాలలలో అక్షయ పాత్ర ఫౌండేషన్ నిర్వహణ విధానము గురించి తెలుసుకోని ఈ కార్యక్రమము ముఖ్య అతిథి శ్రీమాన్ సత్యగౌర చంద్ర దాస ప్రెసిడెంట్ అక్షయ పాత్ర ఫౌండేషన్ (ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ ) జాగృతి యాత్రికులకు అక్షయ పాత్ర ఫౌండేషన్ పనిచేయు విధానం తెలియచేయుదురు .ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యం యువ పారిశ్రామిక వేత్తలను తయారుచేయడం. ఈ యాత్రలో భాగంగా మధురైలోని అరవింద్ కంటి ఆసుపత్రి, బెంగుళూరులోని ఇన్ఫోసిస్ సంస్థ, మద్రాసులోని ఇంఫీల్డ్ కర్మాగారం మరియు విశాఖపట్నం లోని అక్షయపాత్ర ఫౌండేషన్లను సందర్శించారు.

## మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిం చిన నెట్టెం రఘురామ్ శ్రీరాంరాజగోపాల్ తాతయ్య



వత్సవాయి నవంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మండ ల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెదేపా మండల కార్యాలయాన్ని ఎన్టీఆర్ జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు మం డలంలో వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు మరి యు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నకిలీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్ల దోపిడీ: డాక్టర్ రాజ్యలక్ష్మి



తణుకు, నవంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్మి లక్షల కోట్లు అవినీతికి పాల్పడిన ముఖ్యమంత్రి జగన్ గత తెదేపా ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం జరిగిందని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం హాస్యాస్పదమని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో గురువారం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ అరిమిల్లి రాధాకృష్ణ నేతృత్వంలో నిర్వహించిన తెలుగు మహిళా కమిటీ సమావేశంలో డాక్టర్ రాజలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి గత నాలుగన్నర సంవత్సరాలలో జె బ్రాండ్ నకిలీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్ల ప్రజా ధనాన్ని దోపిడీ చేశారని విమర్శించారు. గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం జరిగిందంటూ ఆయనతో పాటు మాజీమంత్రి కొల్లు రవీంద్రపై కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కల్తీమద్యం అమ్మకాలతో సుమారు 40 లక్షల మందికి పైగా తీవ్ర అనారోగ్యం పాలయ్యారని, 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, ఎంతో మంది మహిళలు మాంగల్యాలు కోల్పోయారని దీనికి కారణం జగన్ రెడ్డి కాదా అని ఆమె ప్రశ్నించారు. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత జగన్ కు ఉందని లేదంటే భవిష్యత్తులో మహిళాశక్తి అంటే ఏమిటో చూపిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా మహిళా కార్యదర్శి తణుకు రేవతి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాకిలేటి సత్యవాణి, పార్లమెంటరీ మహిళా కార్యదర్శి దూలం చిట్టి పాప, పట్టణ మహిళా అధ్యక్షురాలు కుప్పాల ఇందిరాదేవి, వేల్పూరు గ్రామ సర్పంచ్ కృష్ణవేణి, శ్రీ దేవి, సావిత్రి, బోరా చిన్నాయమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కోసం అధికారులుసమన్వయంతో పని చేయాలి: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను





వత్సవాయి నవంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి వత్స వాయి మండల పరిషత్ కార్యాలయం నందు మం డల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గొలుసు రమాదేవిఅధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొని అన్ని శాఖల పనితీ రుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యుల నుండి కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంత రాయం,సైడ్ కాలువల నిర్మాణం,జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం,తదితర అంశాలను స భ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారుఈ సం దర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గ్రామాల అభి వృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సభ్యులు తెలిపిన విధంగా గ్రామాలలో విద్యుత్తు సరఫరా అం తరాయం లేకుండా చూడాలని కావలసిన చోట కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపా రు.గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చూడాలని అదేవిధంగా జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలతో పూర్తిచేసేలా అధికారులను చర్యలు తీసుకోవాలని ఆ దేశించారు.మూడు కోట్ల అరవై లక్షలు రూపాయలతో వత్సవాయి గ్రామం నందు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీటి అందించడం జరుగుతుందన్నా రు.దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని మి గతా పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రతి ఇంటికి మంచినీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ, జ డ్పిటిసి యేసుపోగు దేవమణి, వైస్ ఎంపీపీ కొలిక పోగు వెంకటేశ్వర్లు,తాసిల్దారు వైకుంఠరావు,ఏవో బి రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, సొసైటీ అధ్యక్షు లు, నాయకులు,వివిధ శాఖల అధికారులు తదితరు లు పాల్గొన్నారు

### పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



ప్రజా పాలన ప్రతినిధి బ్రహ్మంగారిమఠం:కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆజ్ఞ మేరకు కందిమల్లాయపల్లె తూర్పు భాగంలోని వేప చెట్టులో లీనమైన కనుమ పోలేరమ్మ నూతన విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం ఆలయ నిర్వాహకులచే ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను బ్రహ్మంగారిమఠంలో గురువారం మైదుకూరు శాసనసభ్యులు శెట్టి పల్లి రఘురామిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి, జెడ్పీటిసి రామ గోవిందరెడ్డి, తహసిల్దార్ సువర్ణ దేవి, ఎంపీడీవో వెంగముని రెడ్డి, సహకార సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, మండల వైస్ ఎంపీపీ రాజా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు కారం.. రాగం సాగుతూనే ఉంది



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ గుంటూరు కారం. హారిక అండ్ హాసినీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఈ సినిమా ఎప్పుడో స్టార్ట్ అయిన కొన్ని అవాంతరాల మధ్య స్క్రిప్ట్ లో మార్పులు జరిగాయి. తరువాత హీరోయిన్ పూజా హెగ్డేని తప్పించారు. ఆమె స్థానంలోకి శ్రీలీల వచ్చింది. ప్రస్తుతం ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ జరుగుతోంది. మీనాక్షి చౌదరి సెకండ్ హీరోయిన్ గా ఈ చిత్రంలో నటిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమా కథాంశం అంతా గుంటూరు నేపథ్యంలోనే ఉండబోతోందని తెలుస్తోంది. అలాగే పక్కా మాస్ రోల్ లో మహేష్ బాబు సినిమాలో కనిపించబోతున్నారు. ఇప్పటికే అతని లుక్ కి సంబందించిన పిక్స్ ని చిత్ర యూనిట్ పంచుకుంది. ఈ సినిమాకి తమన్ సంగీతం అందిస్తోన్న సంగతి తెలిసిందే. గుంటూరు కారం నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేయాలని చాలా రోజుల నుంచి ప్రయత్నం చేస్తున్నారు. అయితే రిలీజ్ అవుతోందనే ప్రచారం మాత్రమే నడుస్తోంది. మూవీ నుంచి ఎలాంటి అప్డేట్ కూడా సాంగ్ పైన రావడం లేదు. సోలో సాంగ్ ఒకటి రెడీ అయిపోయింది. రిలీజ్ చేస్తారని అందరూ అనుకున్నారు. దసరా కానుకగా రావడం ఖాయం అనే వార్తలు వచ్చాయి. అయితే దసరాకి ఒక పోస్టర్ తో సరిపెట్టేసారు. త్రివిక్రమ్ బర్త్ డే అయిన నవంబర్ 7న ఫస్ట్ సింగిల్ ని లాంచ్ చేయనున్నారంట. ఆ రోజుకి ఫస్ట్ సింగిల్ రెడీ కాకుంటే, కనీసం సాంగ్ లాంచ్ డేట్ అయిన అఫీషియల్ గా కన్ఫర్మ్ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఓ మెలోడీ సాంగ్ ని ఫస్ట్ సింగిల్ గా రిలీజ్ చేయాలనే ఆలోచనతో చిత్ర యూనిట్ ఉందంట. సూపర్ స్టార్ అభిమానులు కూడా తమ హీరో మూవీకి సంబందించిన అప్డేట్ రావాలని ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. ఫస్ట్ సింగిల్ గురించి మూడు నెలలుగా వెయిట్ చేస్తున్నారు. ఫైనల్ గా రాబోతోంది అనే న్యూస్ కాస్తా సంతోషాన్ని ఇచ్చే విధంగా ఉంది నాగవంశీ కూడా తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఫస్ట్ వీక్ లో గుంటూరు కారం నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేసే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పడం విశేషం.

## ఈ దీపావళికి టాలీవుడ్ లో నో డైరెక్ట్ తెలుగు రిలీజెస్



ఇప్పటికే టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద భగవంత్ కేసరి, టైగర్ నాగేశ్వరరావు, లియో మూవీస్ ఇంకా అదరగొడుతూ దూసుకెళుతున్నాయి. అయితే రానున్న దీపావళి పండుగ సందర్భంగా టాలీవుడ్ నుండి ఒక్క డైరెక్ట్ తెలుగు మూవీ కూడా రిలీజ్ కాకుండడం నిజంగా ఊహించనిదే అని చెప్పాలి. ప్రతి ఏడాది దీపావళికి పలు తెలుగు సినిమాలు రిలీజ్ అయి బాక్సాఫీస్ వద్ద పెద్ద సందడి చేస్తుంటాయి. నిజానికి పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల ల లేటెస్ట్ మాస్ యాక్షన్ మూవీ ఆదికేశవ దీపావళికి రిలీజ్ కావాల్సి ఉండగా ప్రస్తుతం క్రికెట్ వరల్డ్ కప్ కొనసాగుతుండడంతో మూవీని మరికొన్నాళ్లు వాయిదా వేశారు. అయితే హిందీ చిత్రమైన టైగర్ 3 తో పాటు తమిళ మూవీస్ అయిన జిగర్తాండ డబుల్ ఎక్స్, జపాన్ మాత్రమే తెలుగు వెర్షన్స్ లో థియేటర్స్ లో విడుదల కానున్నాయి. కాగా తెలుగు ఆడియన్స్ లో మంచి హైప్ కలిగిన ఈ మూడు డబ్బింగ్ సినిమాల్లో ఏది ఎంతమేర ఆడియన్స్ ని అలరిస్తుందో చూడాలి మరి.

## 'లియో' తో మాకు మంచి ప్రాఫిట్స్ లభించాయి: ప్రొడ్యూసర్ నాగవంశీ



ఇలయదళపతి విజయ్ హీరోగా త్రిష హీరోయిన్ గా యువ దర్శకుడు లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ లియో. ఈ భారీ యక్షన్ గ్యాంగ్ స్టర్ డ్రామా మూవీ ఇటీవల ఆడియన్స్ ముందుకి వచ్చి పెద్ద సక్సెస్ సొంతం చేసుకుంది. తెలుగులో ఈ మూవీని సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థ ద్వారా ఎస్ నాగవంశీ విడుదల చేసారు. అనిరుద్ సంగీతం అందించిన ఈ మూవీ తెలుగులో కూడా మంచి సక్సెస్ సాధించింది. కాగా నేడు ఒక మీడియా మీట్ లో భాగంగా ప్రొడ్యూసర్ నాగవంశీ మాట్లాడుతూ, లియో మూవీ తెలుగులో మంచి కలెక్షన్స్ అందుకుందని, యువత మూవీకి బాగా కనెక్ట్ అయ్యారని అన్నారు. అయితే సెకండ్ హాఫ్ పై కొద్దిగా కంప్లైంట్స్ ఉన్నాయని తెలిపారు. కాగా ఫైనల్ గా తమకు లియో ద్వారా మంచి ప్రాఫిట్స్ లభించాయని తెలిపారు నాగవంశీ.

## శివపుత్రుడు తరహాలోనే తంగలాన్.. రిస్కేమో?



చియాన్ విక్రమ్ హీరోగా పా రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కి రిలీజ్ కి రెడీ అవుతోన్న మూవీ తంగలాన్. పాన్ ఇండియా రేంజ్ లో ప్రేక్షకుల ముందుకి రాబోతున్న ఈ మూవీ టీజర్ ని తాజాగా లాంచ్ చేశారు. తంగలాన్ కమ్యూనిటీ తమ కోసం తాము చేసుకున్న పోరాటమే ఈ సినిమాగా కనిపిస్తోంది. పా రంజిత్ సినిమాలు అంటేనే క్రింది స్థాయిలో అట్టడుగు వర్గాల తిరుగుబాటు నేపథ్యంలోనే ఉంటాయి. అలాగే తంగలాన్ కోసం ఏకంగా పీరియాడిక్ జోనర్ లోకి వెళ్ళిపోయి ఒక అడవితెగకి చెందిన రియల్ స్టోరీని తెరపై ఆవిష్కరించారు. ఈ సినిమాలో విక్రమ్ చివరి వరకు కేవలం ఒక చిన్న గోచితోనే కనిపిస్తూ ఉండటం విశేషం. టీజర్ అయితే ఇంటరెస్టింగ్ గా ఉంది. విక్రమ్ నుంచి రాబోతున్న మరో ప్రయోగాత్మక చిత్రంగా తంగలాన్ ఉండబోతోందని చెప్పొచ్చు. టీజర్ లాంచ్ సందర్భంగా విక్రమ్ ఈ సినిమాలోని తన పాత్ర గురించి ఇంటరెస్టింగ్ విషయాలు రివీల్ చేశారు. ఈ మూవీలో కూడా శివపుత్రుడు తరహాలో తన పాత్రకి అసలు డైలాగ్స్ ఉండవని క్లారిటీ ఇచ్చేశాడు. అలాగే క్యారెక్టర్ కూడా శివపుత్రుడు, అపరిచితుడు, ఐ తరహాలో చాలా కొత్తగా ఉంటుందని, ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుందని చెప్పుకొచ్చారు. అయితే శివపుత్రుడు సినిమాలో డైలాగ్స్ లేకుండా పాత్ర ఉన్న కూడా దర్శకుడు బాలా ఆ క్యారెక్టర్ లో అద్భుతమైన ఎమోషన్స్ ని క్యారీ చేశాడు. ఆ పాత్రకి బలాన్ని ఇచ్చే విధంగా సూర్య, సంగీత, లైలా పాత్రలు ఉంటాయి. పా రంజిత్ కి కథని అద్భుతంగా రెడీ చేసుకున్న దానిలో ఉండే ఎమోషన్స్ ని అనుకున్న స్థాయిలో క్యారీ చేయలేడనే అభిప్రాయం కాలా, కబాలి సినిమాలు చూసిన వారికి అనిపించింది. అయితే తంగలాన్ సినిమాలో పాత్రని కూడా శివపుత్రుడు రేంజ్ లో అద్భుతమైన ఎమోషన్స్ తో ఆవిష్కరించగలిగితే మూవీ జనాల్లోకి వెళ్తుంది. ఆ పాత్రని ప్రెజెంట్ ఆడియన్స్ ఏ స్థాయిలో రిసీవ్ చేసుకోగలరు అనేది చూడాలి. ఒక వేళ క్యారెక్టర్ కి ప్రేక్షకులు కనెక్ట్ అయితే మాత్రం కచ్చితంగా తంగలాన్ సినిమా విక్రమ్ ని పాన్ ఇండియా స్థాయిలో గొప్పగా రిప్రజెంట్ చేసే ఛాన్స్ ఉందని సినీ విశ్లేషకులు అంటున్నారు.

## వధూవరులుగా ఒక్కటైన వరుణ్ లవ్..



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి పెళ్లి ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ గా జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఎ వేడుక కోసం వారం రోజులు ముందే కుటుంబ సభ్యులు అందరూ ఇటలీ వెళ్ళిపోయారు. అక్కడ పెళ్ళికి సంబందించిన కార్యక్రమాలు జరిగాయి. అలాగే రాత్రి 7 గంటలకి వీరిద్దరూ ఏడడుగులు నడిచి పెళ్లితో ఒకటయ్యారు. వీరి పెళ్లి ఫోటోని నాగబాబు కొనెదల ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేశారు. కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న కొనెదల వరుణ్ తేజ్, లావణ్య కొనెదలకి అందరూ ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ఈ ఫోటోలో వరుణ్, లావణ్య నమస్కరిస్తూ ఆశీర్వాదాలు తీసుకుంటూ ఉండటం విశేషం. ఇప్పుడు ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీనికంటే ముందుగా వరుణ్ తేజ్ కి ఒక కారులో కుటుంబ సభ్యులు పెళ్లి మండపంలోకి తీసుకు వెళ్తోన్న విజువల్స్ వైరల్ అయ్యాయి. వీటిని మెగా అభిమానులు ట్విట్టర్ లో షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. అలాగే పవన్ కళ్యాణ్ వెనక్కి తిరిగి ఉన్న ఫోటో కూడా బయటకొచ్చింది. టీషర్ట్ వేసుకొని క్యాజువల్ స్టైల్ లో పవన్ కళ్యాణ్ సింపుల్ గా కనిపిస్తూ ఉండటం విశేషం. వీరి పెళ్లి వేడుక కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా జరిగిందని ఈ ఫోటోల బట్టి అర్ధమవుతోంది. అక్కడి నుంచి బయలుదేరి వచ్చిన తర్వాత సినిమా ఇండస్ట్రీలో అందరికి రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ రిసెప్షన్ ని సినీ, రాజకీయ ప్రముఖులు అందరూ హాజరుకానున్నారు. మెగా అభిమానులు అయితే ఈ పెళ్లి ఫోటోలు, ఫ్యామిలీ పిక్స్ కోసం సోషల్ మీడియాలో రిక్వెస్ట్ చేస్తున్నారు. పవర్ స్టార్ అభిమానులు అయితే తమ అన్న ఫోటో ఒకటి షేర్ చేయాలని కోరుతున్నారు. మెగా ఫ్యామిలీ ఇంట పెళ్లి సందడి ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. వరుణ్, లావణ్య పెళ్లి ఫోటోని షేర్ చేస్తూ సెలబ్రిటీ ప్రముఖులు ట్విట్టర్ లో విషెస్ చెబుతున్నారు.

## మెగాస్టార్ 156' కి పవర్ఫుల్ టైటిల్ కన్ఫర్మ్ ?




మెగాస్టార్ చిరంజీవి హీరోగా యువ దర్శకుడు మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా భారీ సోషియో ఫాంటసి ఎంటర్టైనర్ మూవీ పై మెగా ఫ్యాన్స్ తో పాటు నార్మల్ ఆడియన్స్ లో కూడా ఎన్నో అంచనాలు ఉన్నాయి. మెగాస్టార్ కెరీర్ 156వ మూవీ గా తెరకెక్కుతున్న దీనికి కీరవాణి సంగీతం అందిస్తుండగా చోట కె నాయుడు ఫోటోగ్రాఫర్ గా వర్క్ చేయనున్నారు. క్రియేషన్స్ యువి సంస్థ పై ఈ మూవీని వంశీ, ప్రమోద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇటవల అధికారికంగా పూజా కార్యక్రమాలతో లాంచ్ అయిన ఈ ప్రతిష్టాత్మక మూవీ అతి త్వరలో పట్టాలెక్కనుండగా దీనికి సంబంధించి ఒక ఇంట్రస్టింగ్ న్యూస్ ప్రస్తుతం టాలీవుడ్ లో వైరల్ గా మారింది. కాగా ఈ మూవీకి విశ్వంభర అనే పవర్ఫుల్ టైటిల్ ని మేకర్స్ కన్ఫర్మ్ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన పూజా కార్యక్రమాల్లో భాగంగా రిలీజ్ చేసిన పిక్స్ లో మూవీ టైటిల్ కి సంబందించిన పిక్ పూలతో కప్పబడి ఉంది. ఆ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడంతో మూవీ యొక్క టైటిల్ ఇదే అని తెలుస్తోంది. అయితే మేకర్స్ నుండి దీని పై అధికారకంగా ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ క్రేజీ ప్రాజక్ట్ గురించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.